


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 28 అక్టోబర్ 2025 15 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


# బాల్యదశను మాయం చేస్తున్న మాయదారి సెల్‌ఫోన్...!






- చిన్నపిల్లలపై తీవ్ర ప్రభావం...
- మానసిక సమస్యలతో సతమతమవుతున్నచిన్నారులు
- బయటకు వెళ్లి ఆడుకునేలా ప్రోత్సహిస్తే మేలు

సూర్య గంభీరావుపేట

చందమామ రావే... జాబిల్లి రావే.. కొండెక్కి రావే.. గోరుముద్ద తేవే అంటూ చిన్నపిల్లలకు లాలి పాటలు పాడుతూ గోరుముద్దలు తినిపించే రోజులు పోయి ఉదయం లేచింది మొదలుకొని రాత్రి పడుకునే వరకు సెల్ ఫోను చూపిస్తూ తినిపించటం మొదలు పెట్టడమే చిన్నపిల్లలకు పెద్ద శాపంగా మారుతుంది. చిన్నపిల్లలు సెల్లు లేనిదే నిమిషము ఉండలేని పరిస్థితి నెలకొంది. రాత్రి పడుకునే ముందు కూడా సెల్ ఫోను లేనిదే నిద్ర పట్టడం లేదంటే ఫోనుకు ఎంత కనెక్ట్ అయ్యామో పెద్దగా చెప్పనక్కర లేదు. దీంతో చిన్నపిల్లల ఎదుగుదల పై తీవ్ర ప్రభావం పడుతుంది. చిన్నపిల్లలను బయటకు వెళ్లి ఆడుకునేలా ప్రోత్సహిస్తే సెల్ ఫోనుకు దూరమయ్యే అవకాశాలుంటాయి. 2లో

## మంత్రులు మహిళ అధికారులను ఇంటికి పిలిపిస్తారా?

- వెంటనే సీఎం విచారణ జరిపించాలి
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- బాధ్యులైన మంత్రులను బర్తరఫ్ చేయాలి
- రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి




సూర్య కరీంనగర్ ప్రతినిధి

కొందరు మంత్రులు మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం దారుణమని, ఇది మహిళల గౌరవాన్ని అవమానపరచే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలపై ముఖ్యమంత్రి వెంటనే విచారణ జరిపించి, బాధ్యులైన మంత్రులను బర్తరఫ్ చేయాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని బండి సంజయ్ మండిపడ్డారు. రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం(మిగతా 2లో)

## పాఠశాల బస్సు ఢీకొని బాలుడు మృతి

- రామడుగు మండల కేంద్రంలో విషాదం

సూర్య రామడుగు



ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు కిందపడి నాలుగేళ్ల బాలుడు మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది.. గ్రామస్తులు అందించిన వివరాల మేరకు రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి సాత్విక్ (4) సోమవారం

## పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

2లో

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- A4 మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

సూర్య కరీంనగర్ ప్రతినిధి






## ప్రభుత్వ పాఠశాలలో దారుణ ఘటన..

- బాలికల వాష్ రూంలో కెమెరా కలకలం
- కీలక సూత్రదారి అటెండర్ అంటూ ఆరోపణ

సూర్య గంగాధర

2లో

## కొత్త రకం దందాకు తెరలేపిన మానకొండూరు వైన్స్ యజమానులు

- రోజుకు లక్షల్లో ప్రభుత్వానికి టోపీ
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు
- చరవాణి ద్వారా కంప్లైంట్ చేసినప్పటికీ పట్టించుకోని అధికారి

సూర్య - మానకొండూర్

8లో

# బాల్య దశను మాయం చేస్తున్న మాయదారి సెల్ ఫోన్...!

**సూర్య గంభీరావుపేట**

**- పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం..**

సెల్ ఫోన్, స్మార్ట్ ఫోన్ డిజిటల్ పరికరాల వలన చిన్న పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతోంది. దింతో చిన్నారుల్లో మానసిక సమస్యలతో చదువులో వెనుకబడిపోతున్నారు.

**- సెల్ ఫోన్‌తో కంటి సమస్యలు**

సెల్ ఫోన్ అధికంగా వాడడం వలన చిన్నపిల్లలకు కంటి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి.ఏ పిల్లలను చూసిన కంటి అద్దాలు పెట్టుకొనే కనబడుతున్నారు.

**- ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై...**

సెల్ఫోన్ విచ్చలవిడిగా వాడడం వలన పిల్లలు యువకులు ఆన్లైన్ గేమ్ లకు బానిసలై లక్షల



రూపాలు పోగొట్టుకుని జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు.

**- ఆన్లైన్ గేమ్ లపై నిషేధం విధిస్తే మేలు...**

పిల్లల భద్రత దృశ్య ఆన్లైన్ గేమ్ లను నిషేధిస్తే కొంతమేర సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించవచ్చని తల్లిదండ్రుల అభిప్రాయం.

**- మైదానం వైపు ప్రోత్సహిస్తే...**

పిల్లలను మైదానం వైపు ప్రోత్సహిస్తే బాగుంటుంది. మైదానంలో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆడుకోవాల్సిన పిల్లలు యువకులు , సెల్ ఫోన్ లో బందీలుగా మారుతున్నారు. చీవరికి పాఠశాలల్లో హోంవర్క్ ఇస్తే గూగుల్ పై ఆధారపడుతున్నారు. దీంతో సృజనాత్మకతను కోల్పోతున్నాయి.

**- తల్లిదండ్రులు శ్రద్ధ వహిస్తే మేలు...**

తల్లిదండ్రులు పిల్లల గురించి చరిత్ర వహిస్తే మేలు జరిగే అవకాశం ఉంది. సెల్ ఫోన్ వలన కలిగే అనార్ధాల గురించి పిల్లలతో తరచూ చర్చిస్తూ ఉండాలి. పాఠశాల నుండి ఇంటికి రాగానే దగ్గరుండి హోంవర్క్ చేయించాలి. పిల్లల ముందు తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్ వాడకపోతే మంచిది.

# ప్రభుత్వ పాఠశాలలో దారుణ ఘటన..

**సూర్య గంగాధర**

గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బాలికల వాష్ రూమ్ లో కెమెరా ఉండడం కలకలం రేపుతుంది. స్థానికుల వివరాల ప్రకారంగా ప్రభుత్వ పాఠశాలలో బాలిక వాష్ రూమ్ లో కెమెరా అమర్చినట్లు సదరు బాలికలు గుర్తించి వారి వారి తల్లిద ండ్రులకు సమాచారం అందించినట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బాద్యులు ఎవరని ఆరా తీయగా అటెండర్ గా పనిచేస్తున్న యాకుబ్బా పాషా అని ఆరోపించారు.. గంగాధర ఎస్సై వంశీకృష్ణ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ జరుతున్నట్లు తెలిపారు. బాద్యులపై కఠినంగా చర్య తీసుకుంటామని తెలిపారు.

**- అన్ని కులసంఘాల ఆధ్వర్యంలో బిజెపి నాయకుల ధర్నా**

గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కెమెరా కలకలం పై బిజెపి నాయకులు మండిపడ్డారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలంటూ గంగాధర మండలం మధురనగర్ ఎక్స్ రోడ్డు జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారి పై ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు. సంబంధిత ప్రధానోపాధ్యాయు



రాలిని,మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారిని సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.ప్రధాన రహదారి దిగ్బంద%శీ% కావడం భారీగా ట్రాఫిక్ జామ్ కావడం తో పోలీసులు జోక్యం చెసుకొని ధర్నా విరామింప జేశారు.

# ఎవరేమనుకున్నా.. అభివృద్ధి విషయంలో తగ్గేదేలే..!

**- రామగుండం అర్బన్ ప్రాంతంలోనే రూ. 676.55 కోట్ల అభివృద్ధి పనులు**

**- తట్టెడు మట్టి కూడా తీయలేదంటూ ఆరోపణలు చేయడం హాస్యాస్పదం**

**- రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి విషయంలో ఎవరేమనుకున్నా.. తగ్గేదే లేదని.. ఎడ్యుకేషనల్, మెడికల్, బిజినెస్ హబ్ గా రామగుండం ప్రాంతాన్ని తీర్చిదిద్దుతానని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తేల్చి చెప్పారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఒక ఆదర్శ వంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేం దుకు నిరంతరం శ్రమించడం జరుగుతుందని వివరించారు. రామగుండం నియోజకవర్గ ప్రజ లు కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతు ందని, కేవలం అర్బన్ ప్రాంతంలోనే రూ.676.55 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, కొన్ని పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. అంకితభావంతో, ఒక లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళు తున్న తనపై కొంతమంది తప్పుడు ఆరోపణలు చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తట్టెడు మట్టి కూడా తీయలేదంటూ ఒక నాయకుడు చేస్తున్న ఆరోపణ చూస్తుంటే నవ్వేస్తుందని, కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు రామగుండం నియోజకవర్గంలో జరుగుతుంటే ఆ నాయకుడు కళ్ళుండి చూడలేక పోవడం బాధాకర మని అన్నారు. పది సంవత్స



రాలు యుద్ధం చేసి ప్రజల ఆశీర్వాదంతో గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పై కొంత మంది నాయకులు వ్యక్తిగత ఆరోపణలు, విమర్శ లు, మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడ డాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఖండిం చారు. రామగుండం నియోజకవర్గంలో తాను చేపడుత న్న అభివృద్ధి పట్ల హర్షించక పోయిన పర్వాలేదు కానీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం బాధగా ఉందని, తనది అలా మాట్లాడే స్వభావం కాదని, గౌరవ మర్యాదలు పాటిస్తానని అన్నారు. ఆర్ఎఫ్ సిఎల్ లో ఉద్యోగాల కుంభకోణం అంశాన్ని తానే మొదటగా బాధితుల పక్షాన కొట్లాడడం జరిగిందని, ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే నేరుగా తన వద్దకు వచ్చి వారికి జరిగిన అన్యాయం చెబితే తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గోదావరిఖని పట్టణంలో రోడ్ల వెడల్పు కార్యక్రమం జరుగు తుందని, కొంతమంది ఇంటి యజమానులు బాల్కనీలను రోడ్లపై నిర్మించడం ద్వారా, ప్రస్తు తం 11కెవి విద్యుత్ తీగలు ఆ బాల్కనీలకు సమీపంలో ఉన్న కారణంగా ప్రమా దాలు జరిగే అవకాశం ఉన్నందున వెనక్కి జరగమని చెప్పడం జరుగు తుందని, ఇందులో ఎటువంటి అపోహలకు తావు లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ, సింగరేణి స్థలాలు నిరుపేద ప్రజలకు అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, అక్రమ పద్ధతుల్లో నిర్మాణాలు చేసుకున్న వారు మాత్రమే ఇబ్బందులు పడుతున్నారని, సామాన్య ప్రజలు, నిరుపేదలు.. ఏక్కడ కూడా ఇబ్బంది పడడం లేదని చెప్పారు. రాజకీయంగా మాట్లాడండి, అభివృద్ధిపై చర్చకు రండి మా నాయకులే వచ్చి చెపుతారు అని ప్రతిపక్షాలకు సూచించారు. ముఖ్యంగా రామ గుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు తరచూ గుండె జబ్బులకు గురి కావడం జరుగుతుందని వారికోసం సింగరేణి ఆధ్వర్యంలో క్యాత్ ల్యాబ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇక్కడ సామాన్య నిరుపేదలకు కూడా చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, సిమ్స్ ను అద్భుతమైన కళాశాలగా, ఆసుపత్రిగా తీర్చిదిద్ది మెడికల్ హబ్ గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని, తాను చేపడుతున్న అభివృద్ధికి ప్రజలు సహకరించాలని రాజ్ ఠాకూర్ కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ, అనుబంధం సంఘాల నాయకులు కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, దీటి బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, మారెల్లి రాజిరెడ్డి, తాళ్లపెల్లి యుగేందర్, ధూళికట్ట సతీష్, దాసరి విజయ్, కుందూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు మహిళ అధికారులను ఇంటికి పిలిపిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుంటే ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉందని, గోరక్షకులపై పట్టపగలు కాల్పులు జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఎంఐఎం పార్టీ రౌడీలకు అండగా నిలుస్తే, కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం వారిని వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. మహిళలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ం నెలకు రూ.2,500, తులం బంగారం, స్కూటీ ం అన్నీ అమలు కాలేదని పేర్కొంటూ, మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. యూపీ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని, తెలంగాణలో కూడా రౌడీలపై ఉక్కుపాదం మోపాలని, రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. అదే సమయంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న "సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్" కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ పటేల్ చరిత్ర, ఆయన ఐక్యతా స్ఫూర్తిని తెలుసుకుని దేశభక్తితో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల బస్సు ఢీకొని బాలుడు మృతి..

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం ఓ పాఠశాల వ్యాన్ కిందపడి తలకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.. కాగా తీవ్ర గాయాల పాలైన బాలున్ని పుటాహుటిన కరీంనగర్లోని హాస్పటల్ కు కుటుంబ సభ్యులు తరలించారు. కాగా బాలుని తలకు తీవ్ర గాయాలు కావడంతో బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. బాలుడు మృతి చెందడంతో రామడుగు మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది.

## పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది.జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలుపెట్టి దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించారు. మొత్తం 2,730 దరఖాస్తులు వచ్చాయి. డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి. శ్రీనివాస రావు, ఎక్సైజ్ సీఐలు, ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**సూర్య తంగలపల్లి**

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్‌లో ఆహార సామగ్రి,కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకో వాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ, భవిష్యత్ ప్రణాళికలు, అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని ఫోటో సింథసిస్ పై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశు భ్రంగా ఉండాలని,ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు.విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్శనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
మంగళవారం 28 అక్టోబర్ 2025



# ఐకెపి గ్రూప్‌ల మధ్య విభేదాలు

**- కొలిక్కిరాని కొనుగోలు కేంద్రాలు - రైతుల వద్దకు పంచాయతీ**
**- సామరస్యంగా కొనుగోలు కేంద్రాల నిర్వహించి మాకు ఇబ్బంది లేకుండా చూడాలన్న రైతులు**
**- కొనుగోలు కేంద్రాలకు సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్న ఐకెపి అధికారులు**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో స్థానిక ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను ఎట్టకేలకు రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చలకల తిరుపతి ప్రారంభించగా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలుగా మొదట రాగుల పద్మ, మహమ్మద్ అజితా బేగంలను ఐకెపి అధికారులు నియమించగా గత పంట కాలములో కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలుగా పనిచేసిన ఫోన్ చెట్టి మమత, ఫోన్ చెట్టి అంజలి, ఈ పంట ఇన్చార్జిలుగా మేమే వ్యవహరిస్తామని స్థానిక నాయకుల ద్వారా ఐకెపి జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోగా చందుర్తిలో ధాన్యం కొనుగోలును చెరి సమానంగా చేసి ఇంచార్జిలుగా వ్యవహరించుకోవాలని పారదర్శకంగా కొనుగోలు కేంద్రాలను నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు ఆదేశించినట్లు సమాచారం. దీనితో రైతులకు తెలవకుండానే డ్రా పద్ధతిలో రెండు సెంటర్లుగా ఏర్పాటు చేసుకొని ఒక సెంటర్ కు ఒక గ్రూపు వారు మరొక సెంటర్ కు మరొక గ్రూపు వారు ఇన్చార్జులుగా వ్యవహరించుకుందామని మొదట చిట్టీలు వేసి నిర్ణయించుకున్నారు. ఏమైందో ఏమో కానీ ఆదివారం రోజున కొనుగోలు కేంద్రంలో పద్మా గ్రూపు వారు ఒక రైతుకు సంబంధించిన ధాన్యాన్ని తూకం వేసి లారీలో బస్తాలను లోడు చేసి



పంపించి మరచటి రోజు సోమవారం రోజున మరొక రైతుకు సంబంధించిన ధాన్యాన్ని తూకం వేద్దామని ప్రయత్నించగా మమతా గ్రూపు వారు దీనిపై అభ్యంతరం తెలిపినట్లు రైతులు తెలిపారు. దీనితో వారి పంచాయితీ రైతుల వద్దకు వెళ్ళగా సోమవారం రోజున స్థానిక రైతు వేదికలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఇరు గ్రూపుల ఇన్చార్జీలు సమావేశంలోనే వాగ్వి వాదానికి దిగారు. స్పందించిన రైతులు ఇరు వర్గాలకు నచ్చజెప్పి మీరు మొదట అనుకున్న ప్రకారం సెంటర్లను కొనసాగించి మాకు ఇబ్బందులు కలగకుండా సామరస్యంగా ఒకరికొకరు సహకరించుకుంటూ కొనుగోలును పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటామని రైతుల ఆవేదన వ్యక్తం చేయడంతో సమస్య సర్దుమనిగి మొదట అనుకున్న ప్రకారం తీర్మానించుకొని కొనుగోలు చేపడుతామని రైతుల ముందు వాగ్దాన తీర్మానం చేసుకున్నారు. ఇంత జరిగినా స్థానిక ఐకెపి అధికారులు కొనుగోలు కేంద్రాలతో ఎలాంటి సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల ముందుంచిన తీర్మాణ ప్రకారం చందుర్తి మోత్కరావుపేట రోడ్డుపై ఉన్న గొర్ల దొడ్ల నుండి స్థానిక ఎల్లమ్మ దేవాలయం వరకు గల రైతులకు సంబంధించిన ధాన్యాన్ని అలాగే బోడ గుట్టకు ఉన్న ధాన్యాన్ని మమత గ్రూపు వారు కొనుగోలు కేంద్ర ఇన్చార్జులుగా వ్యవహరిస్తమని, శివాజీ విగ్రహము నుండి వరిగడ్డ శివారు ప్రాంతం వరకు అలాగే పెద్దమ్మ గుడి వద్ద వరకు గల రైతుల ధాన్యాన్ని రాగుల పద్మ అలాగే గోవిందారం రోడ్డుపై గొర్ల దొడ్ల నుండి స్థానిక రిజర్వాయర్ వరకు గల రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్ర ఇన్చార్జిగా రాగుల పద్మ గ్రూప్ వ్యవహరిస్తుందని తీర్మానించుకున్నారు. తీర్మాన తుది దశలో ఐకెపి అధికారి అక్కడికి చేరుకొని రైతులు చెప్పిన ప్రకారము మెదులుకోమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యం రైతు సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి రాజు, రైతు సంఘం నాయకులు పోత రాజు మోహన్,తోట శ్రీనివాస్, లక్కర్స్ మహేష్, మర్రి రాములు, కట్ట శ్రీనివాస్,తిప్పని మల్లేశం, సిరికొండ దేవయ్య, మోత్కుపల్లి దేవరాజం, పిల్లి కొమురయ్య, చిర్రామ్ రాజు, దారం నరసయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చొరవతో స్వదేశానికి చేరుకున్న గల్ఫ్ బాధితుడు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఏజెంట్ మోసానికి బలే మస్కట్లు చిక్కుకున్న బాధితుడు మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చొరవతో స్వదేశానికి చేరుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామం నుండి పొట్టకూటి కోసం రెండు నెలల కింద బాలసాని గౌరయ్య అనే కార్మికుడు మస్కట్ వెళ్లి అక్కడ ఇబ్బందులకు గురయ్యారు.ఏజెంట్ మోసానికి బల్తె, చాలీచాలని జీతంతో పాటు కంపెనీ యజమాని పాస్‌పోర్ట్ లాక్కోవడంతో మస్కట్ లో చిక్కుకుపోయిన బాధితుడు తనను స్వదేశానికి తీసుకు వచ్చేందుకు సహకరించాలని సోషల్ మీడియాలో వేడుకున్నాడు. తనను ఆదుకొని, ఇంటికి తిరిగొచ్చేలా సహాయం చేయాలని గౌరయ్య పెట్టిన సెల్ఫీ



వీడియోను చూసి స్పందించిన కేటీఆర్ ఈ నెల 12న మస్కట్ ఎంబసీకి లేఖ రాశారు.పాస్‌పోర్ట్ ఇప్పించడంతో పాటు గౌరయ్య తిరిగి రావడానికి ఆర్థిక సాయం అందజేశారు. కేటీఆర్ చొరవతో బాధితుడు సోమవారం తెలవారుజామున హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో తన కుటుంబసభ్యులను కలిసి కంటతడి పెట్టుకున్నాడు. తాను స్వదేశానికి వచ్చేందుకు సహకరించిన కేటీఆర్‌కు ఈ సందర్భంగా గౌరయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# సహకార సంఘ అక్రమాలపై డిసిఓకు సంఘ సభ్యుల ఫిర్యాదు

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట సహకారసంఘ అక్రమాలపై విచారణ చేపట్టాలని ఇల్లంతకుంట సహకార సంఘ సభ్యులు జిల్లా సహకార సంఘ అధికారి కి పిర్యాదు సోమవారం చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ 2021 సీజన్ నుండి ఖరీఫ్ 2024 నుండి జరిగిన వరుస 8 సీజన్లలో సహకార సంఘానికి దాదాపు 95 లక్షల కోత విధించిందని, కేంద్రాలా నిర్వహణలో అవకతవకలు జరిగాయని, సంఘం సుమారు రూ. 95 లక్షల పైగా నష్టపోయిందని జిల్లా సహకార అధికారికి సంఘ సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై సత్వరమే విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు అందించారు. దీనికి స్పందించి జిల్లా సహకార అధికారి పూర్తిస్థాయిలో విచారణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు చల్ల నవీన్ రెడ్డి,గన్నెరం వసంత నర్సయ్య, మాజీ పాలకవర్గ సభ్యులు నాయని నవీన్ కుమార్లు పాల్గొన్నారు.

# టీబి రోగులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**- న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసిన డా. అభినయ్, డా. చింతోజ్ రాజారాం**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో సోమవారం 60 మంది టీబి రోగులకు డా.అభినయ్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొనుటకు సిరిసిల్ల జిల్లా వైద్యాధికారిని డాక్టర్ రజిత పిలుపుమేరకు ముస్తాబాద్ పీపుల్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చింతోజ్ శంకర్, డాక్టర్ చింతోజ్ రాజారాంలు 60 మంది టీబి వ్యాధి గ్రస్థులకు 6నెలల పాటు న్యూట్రిషన్ ఫుడ్ అందించటానికి దత్తత తీసుకొని న్యూట్రిషన్ ఫుడ్ అందించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రమేష్ టిబి యూనిట్స్ సూపర్వైజర్ మహిపాల్ టీవీ నోడల్ సీతామహాలక్ష్మి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరులను స్మరిస్తూ... సైకిల్ ర్యాలీ...

**- ఎస్ఐ పి. అనిల్ కుమార్**

**సూర్య గంభీరావుపేట**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ పి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ ప్రధాన రహదారి వెంబడి పోలీసుల సైకిల్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అమర వీరుల త్యాగాలు మరువలేనివని, వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరులను స్మరించుకోవటం అందరి బాధ్యత

**- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**
**- హన్మాజిపేటలో సైకిల్ ర్యాలీ**

**సూర్య, వేములవాడ**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో హన్మాజిపేట గ్రామంలో సోమవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అమరులైన పోలీస్‌లకు నివాళిగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్‌లను స్మరించుకోవటం మన బాధ్యత అని గుర్తు చేశారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎప్పటికి వారి త్యాగాలు మరువబోదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, వేములవాడ రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తుల అరెస్టు

**- వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం**

**సూర్య, వేములవాడ**




వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న రామ్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, దేవయ్యలను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. పేకాట ఆడుతున్న సమాచారం మేరకు హన్మాజిపేట్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 40,210 రూపాయలు, ప్లే కార్డ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికారులు నాయకులు

**సూర్య బోయిన్పల్లి**

మండలంలోని దుంద్రపల్లి, అనంతపల్లి, మల్కాపూర్, స్తంభంపల్లి, రత్నంపేట, దేశ యిపల్లి గ్రామాలలో సోమవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించరు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని దళారులకు అమ్మవద్దని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయశీల ,ఏపీఎం జయసుధ తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**జగిత్యాల**

మంగళవారం 28 అక్టోబర్ 2025 **4**


# కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- మహిళల భద్రతకు ప్రాధాన్యం, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు**



**సూర్య కోరుట్ల టౌన్**

వార్షిక తనిఖీల సందర్భంగా ఎస్పీ స్టేషన్‌లోని వివిధ విభాగాలు,రికార్డులు,రిజిస్టర్లు,క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు,నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు.ఎస్పీ మాటాడుతూ.. ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలి.ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టింది.ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు.అలాగే మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ,మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలన,యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు.రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్,క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని,ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.పచ్చదనం,పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు,DCRB ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కోరుట్ల,మెట్ పల్లి సి.ఐ సురేష్, అనిల్ కుమార్,ఎస్సైలు చిరంజీవి, రామచందర్,శ్రీధర్ రెడ్డి,నవీన్,కిరణ్ కుమార్,రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## మైనర్ బాలికపై అత్యాచారం కేసు

**- నిందితునికి 20 సంవత్సరముల జైలు శిక్ష**

**- రూ 10000/- జరిమాన**

**- బాధిత మైనర్ బాలికకు 7 లక్షల రూపాయలు పరిహారం**

**- కీలక తీర్పు నిచ్చిన పోక్సో స్పెషల్ కోర్టు**

**- ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతి**

**సూర్య జగిత్యాల**



మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి 20 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమానాతో పాటు బాధిత మైనర్ బాలికకు 7 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని పోక్సో స్పెషల్ కోర్టు, జగిత్యాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతి తీర్పునిచ్చారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు కటుకురి అశోక్ అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద 2023 సంవత్సరంలో కోడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్స్పెక్టర్‌లు కృష్ణకుమార్, కిషోర్, రమణమూర్తిలు కేసును విచారించడం జరిగింది. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకి ఆధారాలు సమర్పించగా పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టారు.సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష, 10000/- జరిమాన, బాధిత బాలికలకు 7 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ , న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్‌లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్‌లు కృష్ణ కుమార్, కిషోర్, రమణమూర్తి, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ కె వి. సాగర్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్,కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**

**సూర్య పెగడపల్లి**



వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు నంచర్ల సహకార సంఘం, ఐకెపి ఆధ్వర్యంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించిన పండించిన ధాన్యాన్ని దళారులకు మీ మోసపోవద్దని, మద్దతు ధర కల్పిస్తున్న కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైతుల మేలుకోసమే ప్రభుత్వం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రవివర్మ, నంచర్ల ఫాక్స్ చైర్మన్ మంత్రి వేణు గోపాల్, మార్కెట్ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, నాయకులు ఓరుగల శ్రీనివాస్, పూసల తిరుపతి, కడారి తిరుపతి, గంగుల కొమురవెల్లి, డైరెక్టర్లు బాలుసాని శ్రీనివాస్ గౌడ్, మన్నె గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం అభివృద్ధికి రైతులు కృషి చేయాలి

**- సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి**

**సూర్య,రాయికల్**

సహకార సంఘం అభివృద్ధికి రైతులు కృషి చేయాలనీ భూపతి పూర్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి,, భూపతిపూర్ యందు సర్వ సభ్య సమావేశం ఏనుగు ముత్యం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఇట్టి సర్వ సభ్య సమావేశంని ఉద్దేశించి అధ్యక్షులు 2024-2025 వార్షిక నివేదికలను సభ్యులకు వివరిస్తూ సుమారు 7 కోట్ల రూపాయల దీర్ఘకాళిక,స్వల్ప కాలిక రుణాలు ఇవ్వడం జరిగిందనీ సభ్యులు సకాలంలో రుణాలు చెల్లింపులు చేస్తూ, సంఘం నందు డిపాజిట్లు పెట్టడం ద్వారా సభ్యులకు మరింత సేవలు అందించే విధంగా దొహద పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు నాగుల మల్లయ్య,డైరెక్టర్లు కొమ్ము గంగరాజం, నేతుల లక్ష్మీనారాయణ, కొసరిమహేష్, మాజీ ఉప సర్పంచ్ అన్నవేణి వేణు సంఘ కార్యదర్శి ఎల్లాల చంద్రశేఖర్, సిబ్బంది రాజేష్,రంజిత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 32 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురాతన కోవెల జీర్ణోద్ధరణ

**సూర్య కోరుట్ల రూరల్**



వెంకటేశ్వర పురాతన హనుమాన్ ఆలయాల జీర్ణోద్ధరణ కార్యక్రమం విలీన గ్రామము యకినీపూర్‌లో నిర్వహించినారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆలయ నిర్మాణానికి యొక్క భూమి పూజ 31వ తారీఖున ఉంటుందని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎంపిడివోగా భాధ్యతల స్వీకరణ

**సూర్య మల్లాపూర్**



మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అలువాల శ్రీకాంత్ సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఇటీవల గ్రూప్1 అధికారులుగా నియమితులైన ఆయన మల్లాపూర్ ఎంపిడివొగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో వుంటానని ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు.

## ఎంపీడీవోగా ప్రేమ్ సాగర్ బాధ్యతల స్వీకరణ

**సూర్య పెగడపల్లి**



మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా ఇనుగంటి ప్రేమ్ సాగర్ సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ జిల్లాకు బదిలీ కాగా, పెగడపల్లి ఎంపీడీవోగా ప్రేమ్ సాగర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నదీమ్ హుస్సేన్, నిఖిల్ రెడ్డి, శ్రీనివాస్, ఉప్పు మధు, చింత లావణ్య, మహేష్, కిరణ్ కుమార్, మంజుల అనిత, శంకర్ బాబు, హేమంత్, నరేందర్ ఆంజనేయులు, శ్రీకాంత్,తిరుపతి,ప్రవీణ్,నవీన్ శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సహస్ర లింగాల దేవాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని సహస్ర లింగాల దేవాలయంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు మహాదేవునికి అభిషేకాలు అన్న పూజా కార్యక్రమం ఈ సందర్భంగా కార్తీక మాసం సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని మహాదేవునికి ప్రత్యేక అభిషేకాలు అన్నపూజ నిర్వహించి అనంతరం పలు పుష్పాలతో చక్కగా అలంకరించి మంగళహారతులను సమర్పించారు. ఈ పూజ క్రతువులు లను ఆలయ అర్చకులు నిర్వహించారు.విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని విచ్చేసిన స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు నలమాసు గంగాధర్, ఆలయ సభ్యులు ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

మంగళవారం 28 అక్టోబర్ 2025




# విద్యార్థుల కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ ఓపెన్ హౌస్

**-పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహన కల్పించిన సీపీ అంబర్ కిషోర్ ఝా -విద్యార్థుల ను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన**

**సూర్య-గోదావరిఖని:**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విద్యార్థులకు పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాలు, పోలీసు విధులు, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనికేషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించారు. బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాల నియంత్రణకు పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు





సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు, సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడు తూ పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని, పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదని, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది.. సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నివారణ గురించి, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. స్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీసులు చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఏసిపి సిహెచ్.శ్రీనివాస్, ఆర్ ఏసిపి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్ర సేనా రెడ్డి, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ , కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, షీ టీమ్స్ ఎస్ఐ లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో రెగ్యులర్ శానిటేషన్ నిర్వహించాలి

**- జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పంచాయతీ కార్యద ర్శు లు గ్రామా ల్లో రెగ్యులర్ శానిటేషన్ నిర్వహిస్తూ, పరిస రాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని డివి జనల్ జిల్లా పం చాయితీ అధికారి వీర బుచ్చయ్య సూచించారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామాల్లో పర్యటించి పారిశుధ్యం పై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు, గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్, మంచినీటి సరఫరా తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెగ్యులర్ శానిటేషన్ నిర్వహించాలని బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్, ప్రతిరోజు పాగింగ్ చేయాలని, వైకుంఠధామాల నిర్వహణ రిజిస్టర్ ఎంట్రీ చేయాలని, త్రాగునీటి సమస్యలు కనీస వసతుల కల్పన మొదలగు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ముఖ్యంగా విజి బుల్ క్లీనింగ్ ఉండా లని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా సిటిజన్ సర్వీస్ మరియు హౌస్ ట్రేడ్ లైసెన్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, సానిటేషన్ నిర్వహణ, చెత్త సేకరణ, సేగ్రిగేషన్ షెడ్డు నిర్వహణ, ప్లాస్టిక్ సేకరణ చెయ్యాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పూర్ణచందర్ రావు, ఎంపీఓ మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసి స్టెంట్ రంగు రవి, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో రేండ్ల సనత్‌కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ.**



మంథని నియోజకవర్గంలోని కల్వచెర్ల గ్రామ, బీజేపీ సీనియర్ నాయకులు రేండ్ల సనత్‌కుమార్ జన్మదినం సందర్భ ంగా వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల సమక్షంలో సనత్‌కుమార్ ఫోటోకు పూలమాల వేసి, కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అలాగే వృద్ధాశ్ర మానికి 50 కిలోల బియ్యం అందజే శారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు మూకిరి రాజు, ఆకుల శశికుమార్, బండి రంజిత్, ఆకుల కుమార్ గౌడ్, ఐలవేని అనిల్‌కుమార్, మండ సాయి ప్రణీత్, ఈశ్వర కృప వృద్ధాశ్రమ నిర్వాహకులు మాధవరెడ్డి, వెంకటయ్య గౌడ్, గంట సత్తయ్య ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు. నాయకు లు మాట్లాడు తూ, సనత్‌కుమార్ సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ, ప్రతి సంవత్సరం తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకో వడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య ఎలిగేడు**



సుల్తాన్ పూర్ గ్రామంలో వరి పొలాల ను సోమ వారం పెద్దపల్లి జిల్లా వ్యవ సాయ అధికారి బత్తిన శ్రీనివాస్ పరిశీ లించారు. అందులో భాగంగా పూర సత్యనారాయణ రావు సాగు చేసిన దాన్ 75 రకంలోని పిలకలను, గొలుసులను, గింజ బరువును పరిశీలించారు. అలానే రైతులు రానున్న మూడు రోజుల్లో వర్షాలు ఉన్నం దున ప్రస్తుతం వరి కోతలను చేయవద్దని సూచించారు. వరి కొనుగోలు కేంద్రాలు అతి త్వరలో ఏర్పాటు చేస్తామని రైతులకు తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల్లోకి వడ్లు తెచ్చే రైతులు నాణ్య త ప్రమాణాలు పాటిస్తూ తాలు, తప్ప,రాళ్లను తీసేసి కేంద్రానికి తీసుకురా వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం ఉమాపతి,ఏఈఓ గణేష్, రైతులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తాం

**- పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




బీసీలకు రావలసిన రాజకీయ వాటా కోసం, చట్టబద్ధమైన హక్కు ల కోసం మేమెంతో.. మాకంత వాటా.. రాజ్యాంగబ ద్ధంగా అమ లు చేసి తీరాల్సిం దేనని, తమ హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేస్తామని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష అన్నారు. సోమవారం పట్ట ణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం పార్టీల కతీతంగా అందరిని కలుపుకుపోయి పోరాటం చేస్తామని అన్నారు. బీసీ ఉద్యమ నాయకులైన మహాత్మ జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే, సాహూ మహారాజు వంటి ఎంతోమందిని నాయకులను ఆదర్శంగా తీసుకుని బీసీ వర్గాల్లో చైతన్యం కలిగించి తమ హక్కుల సాధనకై పోరాటం చేస్తామని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి కులసంఘానికి ఒక్కరి చొప్పున అందరికి ప్రాతినిధ్యం కల్పించేలా జిల్లా కార్యవర్గంను ఏర్పాటు చేసుకోని బీసీ రిజర్వే షన్లు కోసం కోట్లాడుతా మన్నారు. పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్గా తనకు అవకాశం కల్పించిన ఆర్ కృష్ణయ్య గారికి ఈ సందర్భంగా దాసరి ఉష కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుల సంఘాల ఆధ్వర్యంలో ఉషను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్ల సమ్మయ్య, గాండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద సతీష్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ సక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జావత్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి అబ్దుల్ జావిద్, జడ్పిటిసి బండారు రామ్మూర్తి,మాజీ కౌన్సిలర్ మహంత కష్ణ యాదవ్, లైసెట్టి బిక్షపతి, జక్కని సంజయ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండ నిఖిల్ కుమార్ యాదవ్, బొల్లం భూమేష్, గాండ్ల సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు, బొల్ల బత్తుల భూమ య్య తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ , తిరుపతి పూసల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,పోసాని శ్రీనివాస్ యాదవ్ యాదవ సంఘం పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షులు, మిట్టపల్లి శ్రీనివాస్ మీసేవ సంఘం మండల అధ్యక్షులు, శ్రీనివాస్, ముదిరాజ్ నాయకులు బీరం రవి, మున్నూరు కాపు సంఘం ఓదెల మండల ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, కోమటిపల్లి సదానందం, మెరుగు లింగయ్య, దొడ్డి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డికి పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండ లం మీర్జంపేట్ గ్రామానికి చెందిన రామిడి రాధమ్మ ఇటీవల అనారో గ్యంతో మృతి చెందగా బాధిత రామిడి కుటుంబ సభ్యులను అధికారులు, నాయకులు, ప్రైవేటు ఉపాధ్యాయులు తమ స్వగ్రామం మీర్జంపేటలో సోమవారం పరామర్శించారు. రాధమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తోపాటు ఆయన సోదరు లను పరామర్శించిన వారిలో అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడి టీచర్లు, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరి సంపత్, ముత్తారం ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు మల్లయ్య, రాజేశ్వర్ రావు, మురళి, శ్రీనివాస్ రెడ్డి లతో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## - రైతులు సద్వినియోగం చేసుకోవాలి
## - 2400 మద్దతు ధరను పొందాలన్నా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను తాహాశీల్దార్ మద్దసాని రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి మల్లేశం,ఎస్సై సాయి కృష్ణలతో కలిసి చైర్మన్ తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రైతులు ఆరుగాలము కష్టించి పండించక మొక్కజొన్న ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పిలుపునిచ్చా.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన మొక్కజొన్న



ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న 2400/-రూపాయల మద్దతు ధరను పొందాలన్నారు.ధాన్యాన్ని విక్రయించిన నాలుగు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతుందని, మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలంలో దాదాపు వెయ్యి ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారని గుర్తు చేశారు.రైతుల సమస్యను గుర్తించిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేయడం పట్ల మంత్రికి రైతులు,నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కొనుగోలు సెంటర్ వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు.ఖరీఫ్,రబీ సీజన్ లోనూ మొక్కజొన్న కొనుగోలు సెంటర్ ను కొనసాగించాలని రైతులు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్,మాజీ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ కుతుబుద్దీన్,బొడిగ పరశురాములు,కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి,వంగ కనకయ్య, పూదరి వేణుగోపాల్, ఎనగందుల లక్ష్మణ్, కానుగంటి సత్యం రెడ్డి, కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ రాగుల శ్రీకాంత్, ఏఈఓలు మహమ్మద్ ఫరూద్దీన్, ఎగ్గోజు సాయికుమార్, సతీష్,ప్రణయ్, రైతులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించాలి

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండల కేంద్రంలో నేలకోల్పిన మహనీయుల విగ్రహాలకు వేసిన ముసుగులు తోలగించి గౌరవంగా ఆవిష్కరించాలని రాజకీయ పార్టీలు, దళిత, అంబేద్కర్ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ మండల భవనంలో అన్ని రాజకీయ ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎల్కపెల్లి సంపత్, మాతంగి శంకర్, మేడి అంజయ్యలు మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా మహనీయుల విగ్రహాలకు ముసుగులు వేసి ఆవిష్కరణ చేయకుండా అవమానిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం ద్వారా ఎస్సీ రిజర్వేషన్ పై గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించక పోవడం అన్యాయం అని అన్నారు. గత 7 నేలల క్రితం రాజకీయ పార్టీలు, దళిత, ప్రజా సంఘాలతో జేఏసీ ఏర్పాటుచేసి 18 రోజులు రిలే నిరాహారదీక్షలు చేపట్టాగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రి పోన్నం ప్రభాకర్ గార్లు నేల రోజుల సమయంలో విగ్రహాలను ఆవిష్కరిస్తామని దీక్షలు విరమింపజేశారని అన్నారు అప్పటి నుండి ఇప్పటివరకూ విగ్రహాలను ఆవిష్కరించి కోల్పోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే గారు విగ్రహాలను వేంటనే గౌరవంగా ఆవిష్కరించాలి కోరారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సూగుర్తి జగదీశ్వర చారి, కనకం రాములు, మాతంగి అశోక్, రెడ్డిగానీ రాజు, అలువాల శంకర్, బోర్ర రవి, కన్నం లక్ష్మన్, ఎల్కపెల్లి సూర్య, పారునంది జలపతి, కామేర వేంకటేష్, మాతంగి హరీష్, నగునూరి వంశీ, సిరిసిల్ల నర్సయ్య, నగునూరి శ్రీనివాస్, సిరిసిల్ల అంజయ్య, బోర్ర అజిత్, ఉప్పులేటి శంకర్, ఎల్కపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంపై విమర్శలు విడ్డూరం

**- బిఆర్ఎస్ హయాంలో దంచుకొని పంచుకున్నారు**
**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ కాశిపాక**

**సూర్య, కరీంనగర్**



బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్న వనరులను, అవకాశాలను ఆ పార్టీ నాయకులే దంచుకొని పంచుకున్నారని, నేడు ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ కాశిపాక తీవ్రంగా విమర్శించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అవినీతి, అక్రమాలతో రాష్ట్ర సంపదను కొందరు వ్యక్తులు, కుటుంబ సభ్యులకు మాత్రమే పరిమితం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల కోసం కాకుండా, కేవలం తమ స్వలాభం కోసం పనిచేసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు, ఇప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, పారదర్శక పాలన అందిస్తోందని, రాష్ట్రంలోని ప్రతీ పౌరుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రభుత్వంపై నిరాధారమైన విమర్శలు చేయడం మానుకొని, నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని రాజేష్ కాశిపాక హితవు పలికారు.రాష్ట్రంలోని ప్రజలు బిఆర్ఎస్ నాయకుల ద్వంద్వ వైఖరిని గమనిస్తున్నారని, ప్రజా ప్రభుత్వానికి ఉన్న మద్దతును ఓర్వలేక పోతున్నారని అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపే పార్టీ లక్ష్యం అని రాజేష్ కాశిపాక తెలిపారు.

## కేంబ్రిజ్ కమ్యూనిటీ క్రీడా పోటీలలో అద్విత విద్యార్థుల ప్రతిభ

**సూర్య, కరీంనగర్**



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (HPS), హైదరాబాద్‌లో నిర్వహించిన కేంబ్రిజ్ కమ్యూనిటీ స్పోర్ట్స్ మీట్ 2025 లో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపి పలు విభాగాల్లో పతకాలు సాధించారు.రన్నింగ్ విభాగంలో, 8వ తరగతి విద్యార్థిని సుభిక్ష అద్భుత వేగంతో బంగారు పతకం గెలుచుకోగా, 9వ తరగతి విద్యార్థి యశస్విన్ కాంస్య పతకం సాధించారు.టేబుల్ టెన్నిస్ విభాగంలో, అద్విత విద్యార్థినులు తమ నైపుణ్యం, పట్టుదలతో మెరిశారు. 7వ తరగతి విద్యార్థిని ఆకాంక్ష, 9వ తరగతి విద్యార్థిని సిరివెన్నెల రజత పతకాలు, 9వ తరగతి విద్యార్థి జగదీశ్వర్ కాంస్య పతకం గెలుచుకున్నారు. షాట్‌పుట్ విభాగంలో కూడా అద్విత విద్యార్థులు తమ శక్తిని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. 8వ తరగతి విద్యార్థి శ్రేయస్, 7వ తరగతి విద్యార్థిని సహస్ర చెరో రజత పతకం, అలాగే 8వ తరగతి విద్యార్థిని శ్రేయ కాంస్య పతకం సాధించారు.ఈ సందర్భంగా చైర్మన్ కొమరయ్య సౌగాని, డైరెక్టర్ అనుదీప్ సౌగాని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, విద్యార్థులను అభినందించారు. అలాగే క్రీడాకారులను స్ఫూర్తిగా మారుస్తూ శ్రద్ధతో శిక్షణనిచ్చిన PET విభాగం ఉపాధ్యాయులు మహిపాల్, రాకేశ్, మహేశ్, వినయ్‌ల కృషిని ప్రశంసించారు.

## జిల్లా స్థాయిలో రాణించిన ఆర్నకొండ హై స్కూల్ విద్యార్థులు

**సూర్య, చొప్పదండి**

మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ మాస లో జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలలో ఆర్నకొండ జడ్పి హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వ్యాసరచన పోటీ లో చాతర్ల హర్షిత్ కుమార్ జిల్లాస్థాయి ద్వితీయ స్థానంలో నిలవగా, కాల్వ అభిషేక్ కిచెన్ గార్డెన్ అనే అంశంపై వకృత్వ పోటీలో జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఈ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.రానించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షితుల శ్రీనివాసులు తో పాటు మండల విద్యాధికారి పి. మోహన్,పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్, రాజమౌళి, వెంకటేశ్వర్ రావు, గంగాధర్, ఉమాదేవి, ప్రార్థన, అనిత, చంద్రశేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేముల అక్షయ్ సాయి (18) విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. జమ్మికుంట రోడ్‌లోని గెలాక్సీ సూపర్ మార్కెట్ సమీపంలో మున్సిపల్ సిబ్బంది డివైడర్ల వద్ద ట్రాక్టర్లు ఆపి చెట్లకు మట్టి పోస్తుండగా హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన వేముల అక్షయ్ సాయి తన స్నేహితుడిని తీసుకొని రావడానికి రంగాపూర్ వెళ్తుండగా మరొక వాహనాన్ని తప్పించబోయి ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని వెంటనే హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొని రాగా వైద్యులు అప్పటికే అతడు మరణించాడని తెలిపారు. చదువుకునే తన కొడుకు మృతి చెందడంతో సాయి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండ లంలోని కోనేరు పల్లె, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, గుమ్లాపూర్, చిట్యా లపల్లి, దేశాయిపే ట, మంగళపల్లి, చాకుంట గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి కటింగ్ లేకుండా రైతుల పంటను కొనుగోలు చేయాలని తెలిపారు.రైతు పండించిన చివరి గింజ వరకు కొనేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## వాగేశ్వరి ఫార్మసీ కాలేజ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సెమినార్

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ వారు, విజన్ టెక్ కంపెనీ సంయుక్తంగా "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ ఫార్మాసిటికల్స్ అండ్ ఫార్మకో విజిలెన్స్"పై సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా క్లినికా మేనేజర్ అంజన్ మాట్లాడుతూ అకాడమిక్స్, ఇండస్ట్రీల మధ్య ఉండే వ్యత్యాసాలను విద్యార్థులు గుర్తించి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమను తాము తయారు చేసుకోవాలని సూచించారు.విజన్ టెక్ సీఈఓ వినయ్‌కుమార్ మాట్లాడుతూ, ఫార్మా రంగంలో కెరీర్ అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక కోర్సులు, శిక్షణా అవకాశాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డా. గంద్ర శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి డా. డి. శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు వి. వినోద్, సి.హెచ్. ప్రకాష్‌రెడ్డి, ప్రిన్సిపల్ డా. ఎం. శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ. శ్రవణ్‌కుమార్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 210 పశువులకు గాలికుంటు టీకాలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని లింగాపూర్ గ్రామంలో సోమవారం పశువుల ఆరోగ్య రక్షణ కోసం గాలికుంటు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మాధవరావు ఆధ్వర్యంలో చేపట్టగా గ్రామంలోని పశువులలో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ టీకాలు వేయడం జరిగింది. మొత్తం 210 పశువులకు టీకాలు వేయడం ద్వారా రైతుల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. గాలికుంటు వ్యాధి పశువులలో వ్యాప్తి చెందితే ఆర్థికంగా నష్టాలు కలుగుతాయని, టీకా వేయడం ద్వారా వాటిని నివారించవచ్చని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవరావు మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతుల ఆర్థిక స్థిరత్వానికి అత్యంత ముఖ్యమని అన్నారు. పశువులపై పర్యవేక్షణ, శుభ్రత, ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అమీర్ ఖాన్, అజహర్, గోపాల మిత్రలు శ్రీనివాస్, మొండయ్యలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలోని వావిలాలపల్లి వీధిలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళాశాసనములతో ప్రతిష్ఠించబడిన శ్రీమూర్తుల 28వ అధ్యయనోత్సవ సహిత వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 29వ తేదీ బుధవారం నుండి నవంబర్ 2వ తేదీ ఆదివారం వరకు వైభవంగా నిర్వహించబడనున్నాయి. భగవత్ బంధువులందరూ భక్తిశ్రద్ధలతో విచ్చేసి స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి దైవకృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ, వికాస తరంగిణి వావిలాలపల్లి శాఖ తరఫున కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అధ్యయ



నోత్సవం, పరమపదోత్సవం, బ్రహ్మకలశ స్థాపన, ధ్వజారోహణం, కళ్యాణ మహోత్సవం, రథోత్సవం, చక్రస్నానం, పుష్పయాగం, ధ్వజావరోహణం వంటి వివిధ దివ్య కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమములు శ్రీమాన్ తిరువరంగం భరత్ కుమారాచార్యులు పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడనున్నాయి. ఉత్సవాల్లో పాల్గొనదలచిన భక్తుల కోసం పుష్ప కైంకర్యం, ప్రసాద కైంకర్యం, కళ్యాణోత్సవ కైంకర్యం, యజ్ఞంలో పాల్గొనడం వంటి సేవలు ఒక్కొక్కటి రూ.500/- చొప్పున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, మాజీ కార్పొరేటర్ మేచేనేని వనజ అశోక్ రావు మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందుతున్నారు. ఈసారి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు. సంప్రదించవలసిన నంబర్లు: 99630 87300, 94400 76464, 97019 96543.

# సమాజ రక్షణలో పోలీసుల పాత్ర కీలకం

**- హుజురాబాద్ ఏసిపి మాధవి**

**సూర్య, హుజురాబాద్**

సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో, నేరాల అదుపులో, సమాజారక్షణలో పోలీసుల పాత్ర కీలకమని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏసిపి మాధవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా షీ టీం, సైబర్ క్రైమ్, ఫింగర్ ప్రింట్, సిసి కెమెరాలు, పోలీసుల విధులు, పనితీరు అనే అంశాల పై వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైన వాటి పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులను ఆశ్రయిస్తారని, వారికి రక్షణగా పోలీసులు పని చేస్తారని అన్నారు. పోలీసులు ప్రస్తుత ఆధునిక సమాజంలో అనేక శాస్త్ర విజ్ఞానాన్ని సహకారం తీసుకుని నేరాలను అరికట్టడంలో కృషి చేస్తున్నారని అన్నారు. మహిళల, బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, వారిని మానసికంగా



ఇబ్బంది పెట్టిన అలాంటి వారి కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీం లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క మహిళ, బాలిక షీ టీంల సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడం కోసం బ్రీత్ ఎనలైజర్ ఉపయోగించి మద్యం సేవించి వాహనాలు నడపకుండా అరికడుతున్నామని అన్నారు. సైబర్ క్రైమ్ వల్ల అనేక మంది తమ ఆదాయాలను కోల్పోతున్నారని, వాటి పట్ల ప్రతి ఒక్కరిని జాగృతం చేసే పని పోలీసులు చేపట్టారని అన్నారు. సిసి కెమెరాలను ఉపయోగించి పట్టణంలో గాని ఇతర ప్రాంతంలో గాని నేరాలను పోలీసులు అరికట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని అన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు ఉన్న పాత ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని, ప్రతి ఒక్కరికి పోలీసులు తమ శక్తివంచన లేకుండా సేవల అందించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారికి సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క పౌరుడు పోలీసుగా వ్యవహరించినప్పుడు సమాజంలో నేరాల సంఖ్య సహజంగానే తగ్గిపోతుందని అన్నారు. ప్రజలకు సేవలనందిస్తూ పోలీసులు అమరులయ్యారని, వారిని పోలీసుల అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని వారి త్యాగాలను స్మరించుకోవాలని ఆమె అన్నారు. ఈ ఓపెన్ హౌస్ లో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐ రామకృష్ణ, రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు ఎండి. యూనస్ అలీ, రాధాకృష్ణ, తిరుపతి, పలువురు పోలీసులు, షీ టీం ప్రతినిధులు,పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



ఈ రోజు ఉదయం బిగినింగ్ బ్రేక్‌లో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి దంపతులు కూడా సుడా చైర్మన్ కుటుంబంతో కలిసి శ్రీవారి సేవలో పాల్గొన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ నాయకుడు దొంత రమేష్ కూడా పాల్గొన్నాడు.

## ప్రైవేట్ హాస్టల్ యాజమాన్యాలతో పోలీసుల సమీక్ష సమావేశం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల పరిధిలోని ప్రైవేట్ హాస్టల్ యాజమాన్యాలతో సోమవారం స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పాల్గొని హాస్టల్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సిఐ మాట్లాడుతూ ప్రతి హాస్టల్‌లో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గంజాయి లేదా మత్తు పదార్థాల వినియోగం జరుగుతోందని అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత విద్యార్థులను అనవసరంగా బయటకు పంపరాదని, ప్రతి హాస్టల్‌లో రిజిస్టర్ మెయింటైన్ చేయడం తప్పనిసరి అని తెలిపారు. అదేవిధంగా హాస్టల్ ప్రాంగణంలో కనీసం ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఇది భద్రతా చర్యలలో భాగమని పేర్కొన్నారు. పోలీసు సూచనల మేరకు హాస్టల్ నిర్వాహకులు కూడా భద్రతా చర్యలను అమలు చేయడానికి ముందుకు వచ్చారు. ఈ సమావేశంలో హాస్టల్ యాజమాన్య ప్రతినిధులు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్. జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**సూర్య కరీంనగర్**



స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి.స్రిమితారెడ్డి జాతీయ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల హనుమకొండ పట్టణంలో రాష్ట్రస్థాయి ఎస్.జి. ఎఫ్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన 69వ బాక్సింగ్ పోటీలలో పారమిత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి.స్రిమితారెడ్డి అండర్ 17 బాలికల 75 నుంచి 80 కేజీల విభాగంలోఅత్యుత్తమ ప్రతిభ కనబరచి బంగారు పతకం గెలిచి ఈ నెల 28తేదీ నుండి నవంబర్ 3 వరకు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటానగర్ పట్టణంలో నిర్వహించనున్న 69వ జాతీయ ఎస్. జి. ఎఫ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనబోతున్నది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు,పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థి పి. స్రిమితారెడ్డిని, బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణను అభినందించారు.

## 156 పశువులకు టీకాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో సోమవారం 156 పశువులకు టీకాలు వేసినట్లు వీణవంక సెక్టార్ పశు వైద్యాధికారి డా. శ్రీకాంత్ తెలిపారు. కాగా ఈ కార్యక్రమం నవంబర్ 15 వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిలాష్ రెడ్డి, విఎల్ఓలు స్వప్న, భాగ్య, గోపాల్ మిత్రులు బాపు రావు, సురేష్, రాజేందర్, శంకర్‌లు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల పత్రాలు అందజేసిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారం నలుగురు అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. వీరి తండ్రులు సర్వీస్‌లో ఉండగా మరణించినందున, వారి కుటుంబాలను ఆదుకునేందుకు "కారుణ్య నియామక పథకం" క్రింద వీరు నియామకానికి అర్హులయ్యారు. వీరందరూ సీపీఓ (కరీంనగర్ పోలీస్ ఆఫీస్)లో జూనియర్ అసిస్టెంట్‌లుగా నియమితులయ్యారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో వి.అఖిల (జూనియర్ అసిస్టెంట్), ఎం.అరుణ్ కుమార్ (జూనియర్ అసిస్టెంట్), ఎం.రిషి కుమార్ (జూనియర్ అసిస్టెంట్)మహమ్మద్ సకీబ్ ఉద్దీన్ (జూనియర్ అసిస్టెంట్)ఉన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తమ కార్యాలయంలో అభ్యర్థులకు నియామక పత్రాలను తమ చేతులమీదుగా అందజేసి, వారికి అభినందనలు తెలిపారు. నూతనంగా విధుల్లో చేరబోతున్న వీరందరూ చిత్తశుద్ధితో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట అడిషనల్ డీసీపీ వెంకటరమణ పాల్గొన్నారు.

## దాడికి నిరసన తెలిపిన ఎస్టీయు

**సూర్య, వీణవంక**



వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రములో ప్రాథమిక పాఠశాల మహిళా ప్రధానోపాధ్యాయురాలుపై పోలీసు కానిస్టేబుల్ దాడికి నిరసనగా సోమవారం ప్రాథమికోన్నత పాఠశాల హిమ్మత్ నగర్ గ్రామంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపి యుపిఎస్ హిమ్మత్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం, ఉపాధ్యాయిని రజిత, అంగన్ వాడి టీచర్ స్వరూపలు పాల్గొన్నారు.

## 30న పోలీసుల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 30వ తేది గురువారం పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. సోమవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ హుజురాబాద్ డివిజన్ లోని అన్ని ప్రాంతాల నుంచి యువకులు రక్తదానం చేయడానికి తగిన ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 28వ తేది మంగళవారం ఉదయం హుజురాబాద్ పట్టణంలో యువకులు, విద్యార్థులు, పోలీసులు కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ పాల్గొన్నారు.

## మంచి టీమ్ మా ప్యానల్‌నే ఆశీర్వదించండి

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**

అర్బన్ బ్యాంకు అభ్యర్థుల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వెలిచాల రాజేంద్రరావు మాట్లాడుతూ "మా ప్యానల్ మంచి టీమ్, ఖాతాదారుల సేవకే కట్టుబడి ఉంటుంది. చిన్న అవినీతి మరక లేకుండా బ్యాంకును స్మార్ట్ అర్బన్ బ్యాంక్గా తీర్చిదిద్దుతాం" అన్నారు. ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ మైదానంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత పాలకవర్గం అవినీతి ఆరోపణలతో ఎన్నికలు నిలిపివేశారని, ఇప్పుడు మళ్లీ వారే ఓట్లు అడగడం విచిత్రమని విమర్శించారు. "బ్యాంకు అభివృద్ధి, డిజిటలైజేషన్, ఖాతాదారుల రక్షణ మా లక్ష్యం. మా తండ్రి జగపతిరావు నాలుగు సార్లు ప్యానల్‌ను గెలిపించి బ్యాంకు అభివృద్ధికి కీలక పాత్ర పోషించారు" అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అభ్యర్థులు, వాకర్స్ సంఘాలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కొత్త రకం దందాకు తెరలేపిన

# మానకొండూరు వైన్స్ యజమానులు

**సూర్య - మానకొండూర్**

ఎక్సైజ్ శాఖకు ఇటీవలి కాలంలో "ఉత్తమ పనితీరు కనబరిచిన విభాగాధిపతి"గా అవార్డు లభించింది, ఇది సమాచార హక్కు చట్టం 2025 క్రింద ఇవ్వబడింది. ఈ అవార్డును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, హైకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగా ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చెవ్వూరి హరికిరణ్ అందుకున్నారు. కాగా వైన్ షాపుల యజమానులు ప్రభుత్వానికి రోజుకు లక్షల్లో గండి కొడుతున్న వ్యవహారం సంబంధిత కమిషనర్ కు తెలియకపోవడం శోచనీయం. కరీంనగర్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆఫీసర్ ను చరవాణిలో ఈ వ్యవహారంపై వివరణ అడగక అందులో ప్రభుత్వానికి నష్టమే ముందు అంటూ సంజాయిషీ ఇచ్చారు. వివం ల్లోకి వెళితే మద్యం దుకాణాలకు కేటాయించిన మద్యం కోట అయిపోయినప్పటికీ ఎక్కువ డబ్బులు ఆర్జించాలనే ఆశతో వేరే మద్యం దుకాణాలకు కేటాయించిన మద్యాన్ని మానకొండూర్ మండల వైన్స్ షాపులకు తెప్పించు కుంటున్నారు. గత రెండు మూడు నెలల నుండి మానకొండూర్ లోని కొన్ని మద్యం షాపుల టార్గెట్ పూర్తయింది కానీ మానకొండూ రు మండలం చెందిన వేరే షాప్‌లో ఉన్న టార్గెట్ ను వివిధ వైన్ షాపులకు



కేటాయించుకుంటున్నారు. పాత దుకాణాలను నడుపుతున్న మద్యం వ్యాపారులు విక్రయంలో వారి కోటా పూర్తి అయినప్పటికీ అక్రమంగా మద్యం దిగుమతి చేసుకుని విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. సుమారు లక్షకు పదిహేను వేల నుండి 20వేల రూపా యల వరకు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడు తున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో ఉన్న ఓ వైన్స్ లో అక్రమ మద్యం డంపు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మాన కొండూర్ వైన్స్‌లకు సంబంధించి కోటా పూర్తి కాగా మరో లోడు మద్యం దిగుమతి అయింది. దిగుమతి అయిన మద్యం గురించి ఆరా తీయగా అక్రమ మద్యాన్ని దిగుమతి చేసుకున్నట్లు తెలిసింది. అక్రమంగా మద్యం దిగుమతి చేసుకుని ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి కొడుతున్నట్లు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. మద్యం దుకాణంలో కొనుగోలు చేసిన మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయగా వైన్స్ కు సంబంధించిన వివరాలు రావడం లేదు. అనుమానంతో మరికొన్ని సీసాలను స్కాన్ చేయగా వాటి వివరాలు రావడంతో అనుమానాలకు బలం చేకూరుతోంది. అక్రమ మద్యం దిగుమతిపై తిమ్మాపూర్ ఎక్సైజ్ అధికారులను సంప్రదించగా అధికారులు సమాధానం ఇవ్వకుండా దాటవేశారు. కరీంనగర్ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆఫీసర్ ను చరవాణి ద్వారా ఈ వ్యవహారంపై అడుగగా ఎక్కడ అమ్మినా కూడా అది ప్రభుత్వం చెందినదే కనుక ఏం తప్పు లేదంటూ సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న చూసి చూడనట్టు ఎక్సైజ్ శాఖ జిల్లా యంత్రాంగం చూస్తుంది అని అర్థమవుతుంది. ఈ వ్యవహారంపై సంబంధిత కమీషనర్ స్పందించి ప్రభుత్వానికి రావలసిన ఆదాయంపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు... చూడాలి దీనిపై సంబంధిత ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చెవ్వూరి హరికిరణ్ ఏ విధంగా స్పందిస్తారో...

# రాజన్న ఆలయ అభివృద్ధిపై ఇంఛార్జి కలెక్టర్ ఆరా

## - క్షేత్ర స్థాయిలో పరిశీలించిన గరీమా అగ్రవాల్ - పనులు వేగవంతం చేయాలని ఆదేశం

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వీటీఏడీఏ ఆధర్యంలో చేపడుతున్న అభివృద్ధి, విస్తరణ పనులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు. ఆలయ విస్తరణలో భాగంగా ప్రణాళిక ప్రకారం ఇప్పటివరకు చేపట్టిన కూల్చివేత పనులను ఆలయ, ఆర్ అండ్ బి అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రచార రథం, ఆలయం ముందు రహదారి విస్తరణ, తదితర అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులను ఆమె అడిగి తెలుసు కున్నారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ



విస్తరణ పనులను ఇంచార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రగతిలో ఉన్న పనుల వివరాలను, కల్పించబోయే సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భనలో ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, నీటి పారుదల శాఖ ఈఈ కిషోర్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

**- గుడి చెరువు బండ్ సందర్శన**

వీటీఏడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న వేములవాడ గుడి చెరువు బండ్ ను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బండ్ నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభించారని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భనలో పర్యాటక సంస్థ ఎస్ఈ సరిత, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, పాల్గొన్నారు.

# దేశ నిర్మాణ దిశగా యువతలో స్ఫూర్తిని నింపనున్న సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్

## - కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా మేరా యువ భారత్ (MY Bharat) ఆధ్వర్యంలో నిర్వహించనున్న సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు చురుకుగా పాల్గొనాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని మేరా యువ భారత్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లా డుతూ, సర్దార్ పటేల్ దేశ ఏకతకు ప్రతీకగా నిలిచారని, నిస్వార్థ సేవ, జాతీయ సమగ్రత, దేశ నిర్మాణం వంటి విలువలకు ఆయన మార్గదర్శకుడని అన్నారు. హైదరాబాద్ విలీనం సాధ్యమైనది




ఆయన దృఢసంకల్పం వల్లేనని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ స్ఫూర్తితో జాతీయ ఏకత, యువజన భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ఈ యూనిటీ మార్చ్ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. రాబోయే రెండు నెలల్లో తెలంగాణ అంతటా యువత పాల్గొనే విధంగా పాదయాత్రలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో భాగమని, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో "వికసిత్ భారత్ పాదయాత్రలు" దేశవ్యాప్తంగా నిర్వహించబడు తున్నాయని చెప్పారు. ఇవి దేశభక్తిని, ఏకతను బలపరచడమే కాక, యువతలో పౌర బాధ్యతను పెంపొందిస్తాయని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం. వెంకట రాంబాబు, ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. రవీందర్, జి. శ్రీనివాస్ కన్వీనర్ (కరీంనగర్ జిల్లా), డాక్టర్ కే. తిరుపతి (శాతవాహన యూనివర్సిటీ), వి. శ్రీనివాస్ గౌడ్ (డివైఎస్ఓ, కరీంనగర్) తదితరులు పాల్గొన్నారు.



# భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

## - భక్తుల ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. కార్తీక మాసపు మొదటి సోమవారం కావడంతో భీమేశ్వరా లయం సమీపంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్వామివారికి ప్రీతికరమైన కోడెముక్కులు, అభిషేకాలు, గండా దీపం, నిత్య కళ్యాణం, చండీ హెూమం, సత్యనారాయణ వ్రతాలు, లింగార్చనలు వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తులు ఉసిరిచెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించి, భక్తి శ్రద్ధలతో దీపారాధనలు చేశారు. ప్రతి కార్తీక సోమవారం శ్రీ స్వామివారికి, అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు, ఆలయ అర్చకులు, వేదపండితులచే వైదికంగా నిర్వహించబడునని అధికారులు తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా చూడాలని ఈవో ఆలయ సిబ్బందికి సూచించారు. భీమేశ్వరంలో ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాల గూర్చి భక్తుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలం లోని నేరెళ్ల పీహెచ్ సీ ని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువుపై ఆరా తీశారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఫార్మసిస్ట్, సూపర్వైజర్ కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనికిలో నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తి.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




2025 - 27 నూతన మద్యం పాలసీ మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లాలోని 74 (%ూ%4) మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియను లక్కీ డ్రా ద్వారా పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని బంధం పల్లి లోగల స్వరూప గార్డెన్స్ లో ఉదయం 11 గంటలకు డ్రా కేటాయింపు ప్రక్రియను ప్రారంభించారు. మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కుల స్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించారు. జిల్లాలోని 74 మద్యం దుకాణాల కొరకు 1507 దరఖాస్తులు రాగా దరఖాస్తుదారుల సమక్షంలో కేటాయింపు పక్రియను చేపట్టారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించారు. జిల్లాలో గతంతో పోలిస్తే 515 దరఖాస్తులు తక్కువగా వచ్చినప్పటికీ ప్రభుత్వానికి ఆదాయం మాత్రం పెరిగింది. ఒక్కో దరఖాస్తు ఫీజు మూడు లక్షలకు పెంచడంతో ప్రభుత్వానికి జిల్లా నుండి 45 కోట్ల 21 లక్షల ఆదాయం సమకూరింది.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా

# కరీంనగర్ సీఎస్ఐ వెస్లీ క్యాథడ్రల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

సూర్య కరీంనగర్

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కరీంనగర్‌లోని సీఎస్ఐ వెస్లీ క్యాథడ్రల్ చర్చిలో పీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పాస్టరేట్ సెక్రటరీ జీవీ సంజయ్ స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ పాల్ కొమ్ములు పోలీస్ బృందానికి, అమరులైన కుటుంబాలకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. గత 15 సంవత్సరాలుగా పోలీస్ అమరవీరుల సంస్మరణ ప్రార్థనలు ఇక్కడ జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పీస్ కమిటీ సభ్యుడు



తిమోతి జయరాజ్ మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా శాంతియుతమైన వాతావరణంలో ముందుందని, పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో చక్కటి వాతావరణం నెలకొందని అన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితమే ఈ రోజు దేశం ప్రశాంతంగా ఉందని ఆయన కొనియాడారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ చర్చిలో అమరవీరుల సంస్మరణ, పోలీస్ కుటుంబాల కోసం ప్రార్థనలు జరుపుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్లు రామచందర్ రావు, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీలత, సబ్ ఇన్స్పెక్టర్ సురేందర్ లతో పాటు పీస్ కమిటీ సభ్యులు గఫార్, జనార్ధన్ రెడ్డి, నికోలస్, సత్యానందం, సురేష్ చంద్రావు, పాస్టర్లు దయాకర్, గిద్యోను, సాలమోన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

- మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బత్తినిమల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్

సూర్య మల్యాల



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని మార్కె ట్ కమిటీ చైర్పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు సోమవారం మల్యాల మండల ములో తక్కళ్లపల్లి ప్యాక్స్ ఆధ్వర్యములో కొంపల్లి తక్కళ్ల పల్లి మ్యాడంపల్లి మనాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాలను మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ సింగల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్ ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్ ల లో అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్ర మములో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, పాక్స్ మల్యాల వైస్ ఛైర్మెన్ మ్యాక లక్ష్మణ్, పాక్స్ డైరెక్టర్ మంజుల నరసింహారెడ్డి, రంగు తిరుపతి, సుల్తాన్ లచయ్య, భాస్కర్ రావు , నర్సయ్య, గుర్రం వెంకన్న, మరాఠీ సత్తయ్య, మిల్కూరి గంగారెడ్డి, చంద్రయ్య, బత్తిని మనోజ్ క్రాంతి గౌడ్ , ముదిగంటి రాజు, దిండ ప్రవీణ్, సురేష్, మరాఠీ బుచ్చిరెడ్డి, గంగారెడ్డి, శంకర గౌడ్, గౌతసర్, అరుణ్ శ్రావణ్ ,సంజీవ్, రాజారెడ్డి, పాక్స్ కార్యదర్శి మనోజ్ , బందారి రాకేష్ తదితరులు పాల్గొన్నారులి

## తెలంగాణలో బీసీ ఉద్యమం పట్ల ఆంధ్రజ్యోతి తప్పుడు వార్త ప్రచురించిందంటూ ప్రతుల దహనం

సూర్య గంగాధర

తెలంగాణలో బిసి ఉద్యోగం పట్ల తప్పుడు వార్తలు ప్రచురించిందంటూ పిఆర్పి నాయకుడు కొప్పుల వెంకటేష్ , నాయకులతో కలిసి గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఈ ప్రతులను దాహనం చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దళితులు అసంతృప్తిగా ఉన్నారని గత ఆదివారం రోజున ఎబి ఎన్ ఆంధ్రజ్యోతి కొత్తపలుకు అంటూ తప్పుడు రాతలు రాసిన ఎబి ఎన్ రాధాకృష్ణ తెలంగాణ బహుజనుల క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా బీసీ ఉద్యమంలో బహుజనులందరూ ఏకమై ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ముక్తకంఠంతో బీసీలు రాజ్యాధికారంలోకి రావాలని, బీసీలు వెనుకబడి ఉన్నారని స్వచ్ఛందంగా బీసీ బందులో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారన్నారు ఇది జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు ఈ దినపత్రికలలో తప్పుడు రాతలు రాపిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు కొంకటి శ్రీధర్, ముక్కెర గంగరాజు, పిట్టల కమలాకర్, బండగంగరాజు ముక్కెర శివ ,కుంబోజి శ్రీను, తిరుపతి పాల్గొన్నారు.



## కరీంనగర్ త్రీ టౌన్ పోలీసుస్టేషన్ నందు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

సూర్య కరీంనగర్



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరిం చుకొని సోమవారం నాడు కరీంనగర్ త్రీ టౌన్ పోలీసు స్టేషన్ నందు విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని పలు పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగానికి సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులకు వాటి గురించి పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు తెలిపే స్టాల్‌ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో, కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మ హత్య

- బోయినపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమకాంత్

సూర్య బోయినపల్లి.



బోయినపల్లి గ్రామానికి చెందిన పిట్టల ఆదిత్య తండ్రి మల్లేశం, 17 సం.లు, అలుగునూర్‌లోని ఎస్సార్ కాలేజీ హాస్టల్ ఉండి ఇంటర్ మొదటి ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. పండుగ కొరకు ఇంటికి వచ్చిన అతడు తిరిగి హాస్టల్ వెళ్ళడం ఇష్టం లేక సోమవారం బోయిన పల్లి శివారు లోని గంగిపెళ్లి మొండయ్య రైతు పొలం వద్ద పత్తి మందు తాగగా కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ ఆసుపత్రి కి తరలించగ అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల సైకిల్ ర్యాలీ.. పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు..

సూర్య బోయినపల్లి.



మండల కేంద్రంలో సోమవారం ఏఎస్ఐ మల్లేశం ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల వారోత్సవాల సంద ర్భంగా ఆనంద్ విద్యానికేతన్ విద్యార్థులతో అంబేద్కర్ చౌరస్తా వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సోమవారం సైకిల్ ర్యాలీ విద్యార్థులచే చేపట్టబడినదని అమర పోలీస్ త్యాగాలను కొనియాడారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లేష్, సిబ్బంది, ఆనంద్ విద్యానికేతన్ కరస్పాండెంట్ ఆనందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథగా మారిన సాద్విన్ కు ఆర్థిక సహాయం

సూర్య, చొప్పదండి



చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన 5వ తరగతి విద్యార్థి సాద్విన్ కుమార్ ఇటీవల తండ్రి మరణం తో అనాథ అయిన విషయాన్ని తెలిసిందే. ఈ విషయం తెలిసిన దీకొండ త్రిష్మా సాయి తనవంతుగా 2వేల రూపాయలు, రాగంపేట పూర్వం కార్యదర్శి గా పని చేసిన శ్రీకాంత్ 2వేల రూపాయలను సాద్విన్ కు అందజేశారు. ఈ సందర్భంగా దీకొండ రాజేశం మాట్లాడుతూ విద్యకు సంబంధించి ఏ అవసరాలు ఉన్న మా దృష్టికి తీసుకొస్తే మేము మా వంతు సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దీకొండ వెంకటయ్య, సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్, ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమణ సాయి, మాజీ వార్డు సభ్యులు దీకొండ ప్రభాకర్, దీకొండ మారుతి, కూటికల అంజని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో నషా ముక్త్

- డ్రగ్స్ రహిత సమాజం నిర్మించాలి

సూర్య మల్లాపూర్



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కేస్ టేకర్ రజిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ.. విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వాడకం జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలని మానసిక ఒత్తిళ్లను అధిగమించేందుకు స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం, సామాజిక సేవ వంటి కార్యక్రమాలు అలవర్చుకోవాలని తెలిపారు. డ్రగ్స్ సంబంధిత సమాచారం తెలిస్తే నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భూపతి ప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు వసంత, రాధ, గంగభావాని, రాధ, ఇందిరా, వసంత లు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

సూర్య చందుర్తి



పోలీసుల త్యాగాలు వెలకట్ట లేనివని చందుర్తి సీఐ వెంక టేశ్వర్లు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ వారి ఆధ్వర్యంలో చందుర్తి మండ ల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేని వన్నారు. వారి త్యాగం సమాజం ఎప్పటికీ మారువదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జిల్లెల్ల రమేష్ పోలీస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో హెల్త్ క్యాంప్..పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేసి పిల్లలకు వడ్డించాలి..

సూర్య బోయినపల్లి.



మండల కేంద్రం మోడల్ స్కూల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆదేశాలతో బోయిన్పల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మండల వైద్యాధికారి డాక్టర్ రాచమల్ల కార్తీక్ ఆధ్వర్యంలో సోమవారం హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ లో పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. అదేవిధంగా హెల్త్ ఎడ్యుకేషన్ పై, హ్యాండ్ వాష్ టెక్నిక్, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. తదనంతరం మోడల్ స్కూల్ కి అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహాన్ని సందర్శించి పిల్లలకు రోజువారిగా అందించే మెనూ పరిశీలించి, వంట చేసే వారికి పలు సూచనలు చేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేసి పిల్లలకు వడ్డించాలని, ఈగలు,దోమలు ఆహార పదార్థాలు పై వాలకుండా చూసుకోవాలని, వంట చేసే గది ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రఘునాథ్, హెల్త్ అసిస్టెంట్ అశోక్, ఆరోగ్య కార్యకర్త ఉషాదేవి, స్కూల్ ఆరోగ్య కార్యకర్త తిరుమల, ఆశా కార్యకర్త సరళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్**

**- 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**సూర్య, జగిత్యాల**

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందనీ,ప్రజలు పల్లె దవాఖాన సేవలు ఉపయోగించుకోవాలనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సారంగాపూర్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల 46వేల రూపాయల విలువగల చెక్కులను అందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖానలు మంజూరు అయ్యాయని తెలిపారు.మెడికల్ కాలేజీకి గత ప్రభుత్వం



లోని పాత బకాయిలు 20 కోట్లు మంజూరు చేయటం జరిగిందనీ,జగిత్యాల కు 203 కోట్లతో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందన్నారు. రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసు కోవం ఉత్తమమని సూచించారు. ముఖ్యమంత్రితో కలిసి జగిత్యాల అభివృద్ధికి పని చేస్తానని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఉచిత బస్,ఉచిత కరెంట్,సన్న బియ్యం రైతు భరోసా రుణ మాఫీ ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. సీఎం సహాయ నిధి చెక్కులు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నెల 1000 కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి గుర్రాల రాజేందర్ రెడ్డిమాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ పాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి మండల నాయకులు డిల్లీ రామారావు, రవీందర్ రావు, శేఖర్ గౌడ్, నారాయణ రావు, మద్దెల ఆనంద్, ఆకుల తిరుపతి, తిరుపతి, మల్లేశం, సంతోష్, మల్లేష్, మ్యకల శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రాం ప్రారంభం

**సూర్య, కోరుట్ల మండలం**

రైతులు వరి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి, డిఆర్‌డిఓ రఘువరన్ కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో డీఆర్‌డీఓ రఘువరన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి మరియు ఏపిఎం మమత, ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటీసీలు చేపూరి క్రిష్ణరెడ్డి, పడాల లచ్చాయ, సర్పంచ్ దారిశెట్టి గణేష్,కొక్కెర గంగామల్లయ్య, బండి తిరుపతి దాసరి రాజేష్, శివరాత్రి రవి. ఇమ్మడి మహేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

**- అదనపు ఎస్పీ చంద్రయ్య**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



సమాజంలో శాంతి భద్రత ల పరిరక్షణ కోసం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం సిరిసిల్ల పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.పోలీస్ శాఖ, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.సైకిల్ ర్యాలీలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్,ఆర్.ఐలు మధుకర్, రమేష్,యాదగిరి, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ప్రారంభించారు. చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దింపుకోవాలని కోరారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు, మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయగానే 24గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఏ గ్రేడ్ మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369 ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర రావు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ డైరెక్టర్, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, సీఈఓ రవీందర్, ఏఓ ఖాదర్ హుస్సేన్, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా మద్యం దుకాణాల లక్కీ డ్రా

**- ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్**

**- మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు**

**- నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**




మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025–27 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారు.డిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సుల తో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధా కృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీఎస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసుస్టేషన్ కార్యాలయం యొక్క నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఇంతకుముందు కరీంనగర్ టూ టౌన్ పోలీసుస్టేషన్ భవనం పైన పనిచేసిన సీసీఎస్ పోలీసుస్టేషన్ను, కరీంనగర్ రూరల్ ఏసీపీ కార్యాలయ కాంపౌండ్‌లో నిర్మించిన నూతన భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా సీసీఎస్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సీసీఎస్ పోలీసుస్టేషన్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, ముఖ్యంగా నేరస్థులను పట్టుకోవడంలో వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నూతన భవనంలోకి సీసీఎస్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్ లతో పాటు సీసీఎస్ పీఎస్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొలంగూర్ శివాలయంలో భక్తుల కోలాహలం

**- ఘనంగా కార్తీక సోమవారం వేడుకలు**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజామున నుంచే భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయంలో పురోహితుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చా రణల నడుమ రుద్రాభిషేకం, పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పాలు, నీరు, తేనెతో శివలింగానికి అభిషేకం జరిపి భక్తులు శివారాధనలో మునిగిపోయారు. "హర హర మహాదేవ...శంభో శంకర" నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. మహిళలు దీపాలు వెలిగించి కుటుంబ సమేతంగా ప్రార్థనలు చేశారు. ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో కళకళలాడాయి. కార్తీక మాసంలో శివదర్శనం చేయడం పుణ్యప్రదమని భక్తులు పేర్కొన్నారు.

## నానో యూరియాపై రైతులకు అవగాహన

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కనుకుల గిద్ద గ్రామంలో సోమవారం నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో హుజురాబాద్ ఏడిఏ జి. సునీత, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర రావు లు మాట్లాడుతూ రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి తమ యొక్క అనుభవాన్ని జోడించి పంట సాగు చేస్తే మంచి ఫలితాలు పొందగలరని అన్నారు. పచ్చి రొట్ట ఎరువులు, నానో యూరియా వాడటం వలన రసాయన ఎరువులు అధిక మోతాదు వాడకుండా ప్రతి రైతు మంచి దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ఖరీఫ్ పంటలో రైతులు యూరియా కొరత ఏర్పడినప్పుడు నానో యూరియా ను రైతులు విరివిగా వాడారని, దాని యొక్క ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని, రైతులందరూ కూడా నానో యూరియా తమ యొక్క పంట కాలంలో వాడి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్. భూమి రెడ్డి, ఇఫ్కో సంస్థ తెలంగాణ రాష్ట్ర మేనేజర్ కృపాశంకర్, ఇఫ్కో సేల్స్ మేనేజర్ బాలాజి, ఏఈఓ అనూష, రైతులు పాల్గొన్నారు.

## క్రీడలు శరీరక మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయి

**- క్రీడాకారులకు బహుమతుల ప్రధానం**

**- గంగాధర ఎస్సై వంశీకృష్ణ**

**సూర్య, గంగాధర**



క్రీడలు శరీరక మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని గంగాధర ఎస్సై వంశీకృష్ణ అన్నారు. గంగాధర మండల కేంద్రంలో చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ భోజనాలు ఇగ్నేష్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సీజన్–7లో ఎనిమిది ఫ్రాంచైజ్ జట్లు పాల్గొన్నారు.ఫైనల్ మ్యాచ్‌లో శ్రీహరి టీం మొదటి బహుమతి 30 వేలు రూపాయలు, ట్రోఫీ, రెండవ బహుమతి విక్రమ్ వైల్డ్ ప్రశాంత్ ఫైర్స్ 15వేలు రూపాయలు ట్రోఫి, మూడోవ బహుమతి అదిపెల్లి బ్రదర్స్ 7వేల 5వందలు ట్రోఫి, నాలుగో బహుమతి టాగూర్ కింగ్స్ 7వేల 5వందల బహుమతి గెలుపొందగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడలపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు కాము టం శ్రీనివాస్,ఆముదాల రోహిత్(బిట్టు),రొండ్ల అనిల్ రెడ్డి,ఒడ్నాల వంశీ కృష్ణ, టాగూర్ ఉపేందర్, లవకుమార్,ప్రణయ్,ఉప్పు ప్రశాంత్,జంగిలి రమేష్ రాకేశ్, హరికిషన్, సత్యం,రవి హరిబాబు ,శ్రీనివాస్,హర్షరాజు, ముకుంద హాస్పిటల్, ఆర్య హాస్పిటల్ ఓనర్, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పైన జరిగిన దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి...

**- నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే భారీ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి**

**- జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ**

**సూర్యమల్యాల**

మండలం కేంద్రం మండల కన్వినర్ ముప్పారపు రామస్వామి ఆధ్వర్యంలో సోమవారం పాత్రికేయుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి %జజీ×% గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ మల్యాల మండల కేంద్రంలో %జజీ% గవాయి మీద ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి ఇది యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించబడుతుంది అని అన్నారు, ఇదే తరహా లో రెండు



రోజుల ముందు జార్కండ్ కోర్ట్ లో ప్రధాన న్యాయమూర్తి పైకి మాట్లాడినందుకు అతనిపై వెంటనే కేస్ పెట్టారు, ఇక్కడ అంతకన్న ఉన్నత స్థాయి సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎస్సి అయినందుకు కేస్ కాలేదు అని అన్నారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే నిరసన ప్రదర్శనకు మల్యాల మండలంలోని ప్రతి గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి ర్యాలీని విజయవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వినర్ ముప్పారపు అశోక్, బెజ్జంకి బుజ్జన్న సుంకపాక టైటస్, గజ్జెల రాజు చిర్ర రాజనర్సయ్య, అరెల్లి నర్సయ్య, కొత్తూరి లక్ష్మీరాజు, కొత్తూరి నాంపల్లి, అరెల్లి శ్యామల, చిర్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆనందం కోసమే జన్మదిన వేడుకలు.

**- ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న మేడి అనిరుధ్ జన్మదిన వేడుకలను సోమవారం



ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు నూతన వస్త్రాలు ధరించి వచ్చిన అనిరుధ్ సహచరుల మధ్య ఆనందోత్సాహాలతో తన జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. అతడు చక్కగా చదువుతూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని ఉపాధ్యాయులు ఆశీర్వచనాలు పలికారు. ఆయనకు స్వీట్లు తినిపించి, దీవించి, ఆశీర్వదించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాఠశాల పిల్లలు, అనిరుధ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పాఠశాలలోని పిల్లల ఆనందం కోసం వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల పిల్లలకు చదువుతోపాటు చక్కటి క్రమశిక్షణ, విలువల ఆధారిత విద్యను అందిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎడ్ల ప్రవంతి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## బ్రహ్మ సూత్ర శివాలయానికి కార్తీక శోభ..

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఉపాలయమయిన బ్రహ్మసూత్ర శివాలయంలో కార్తీక శోభ



సంతరించుకుంది. సోమవారం సాయంత్రం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్తీక దీపోత్సవం లో పాల్గొన్నారు. భక్తులు అభిషేకాలు అర్చనలు పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించారు.

## ఉచిత నాచురోపతి ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన

**- డాక్టర్.శరణ్య యాదవ్**

**సూర్య సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని డాక్టర్ శరణ్య నేచర్ క్యూర్ హెల్త్ కేర్ సెంటర్లో రెండు రోజుల పాటు డాక్టర్ శరణ్య గారి ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత నామరోపతి %-% ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150



మందికి ఉచితంగా చికిత్సలు చేసి, మందులు కూడా అందించారు. ప్రకృతి వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో ఈ శిబిరం విజయవంతంగా పూర్తయింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా ఆహ్వానాన్ని మన్నించి పేద ప్రజలకు ఉచితంగా వైద్యం చేసిన డాక్టర్ శరణ్య యాదవ్, డాక్టర్ శ్రీనివాస్, వారి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపి,సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట రమణారెడ్డి, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కోతిని మింగిన కొండచిలువ**

## కోతుల దాడిలో హతం

**- అడవి శాఖ అధికారుల పంచనామా**

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో సోమవారం చొప్పరి రవి ఇంటి సమీపంలో ఏడడుగుల కొండచిలువ ఒక కోతి పిల్లను మింగి మరొక



కోతిని నోట కరుచుకొని మింగుతుండగా చూసిన మిగతా కోతుల మంద వింత శబ్దాలతో అరుస్తూ కొండచిలువ పై దాడి చేసి సహచర కోతిని విడిపించి కొండచిలువను హతమార్చాయి. సమాచారం తెలుసుకున్న అడవి శాఖ బేగంపేట సెక్షన్ ఆఫీసర్ నర్సయ్య, బీట్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన కొండ శిలువను పంచనామా చేశారు. కొండచిలువ రావడము కోతుల గుంపు దాడి చేయడంతో ప్రజలందరూ భయభ్రాంతులకు గురయ్యారు. గతంలో కేశనపల్లి గ్రామంలోని కొర్రకుంట సమీపంలో కొండచిలువ ఒకరిపై దాడి చేయడం జరిగిందని, కోతుల దాడిలో కొండచిలువ హతమవడం చూస్తే ప్రజల పరిస్థితి ఇంతే కదా అని భయపడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కోతుల నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం కేసులో నిందితునికి 10 సంవత్సరాలజైలు శిక్ష,రూ 25,000 /- జరిమాన.

**- కీలక తీర్పు నిచ్చిన ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ నారాయణ.**

**సూర్య జగిత్యాల**

మైనర్ బాలికను నిందితుడు లంక దాసరి మల్లేశం అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగారా శిక్షతోపాటు 25వేల రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎస్ నారాయణ కీలక తీర్పునిచ్చారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు లంక దాసరి మల్లేశం( 30 ) అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 2021 సంవత్సర%శీ% లో కోడిమ్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. అప్పటి డిఎస్పీ ప్రకాష్ కేసును దర్యాప్తు చేసి కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నారాయణ నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 25,000/- జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ మల్లేశం గౌడ్ ,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డిఎస్పి ప్రకాష్, సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, కానిస్టేబుల్స్ రాజు నాయక్ , %వీ%.కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## హెచ్.ఆర్.డి జనరల్ మేనేజర్ కు ఘన సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**

ఈ నెల 31వ తేదీ రోజున పదవీ విరమణ చేస్తున్న హెచ్.ఆర్.డి జనరల్ మేనేజర్ వెంకటరమణారెడ్డిని సింగరేణి విటిసి మేనేజర్ లు



సోమవారం ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్ నందు సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్ని ఏరియాలో విటిసి మేనేజర్లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో రైతులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి

**- మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పూంద్ర నారాయణ రెడ్డి**

**సూర్య - కథలాపూర్**

రైతులకు వరి కొనుగోలు కేంద్రాలలో అసౌకర్యం కలుగకుండా చూడాలని నిర్వాహకులను మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పూంద్ర నారాయణ రెడ్డి



సూచించారు.సోమవారం మండలంలోని తక్కళ్లపల్లి, బొమ్మెన, దూలూరు, దూంపేట గ్రామాల్లో ఐకెపి, ఫాక్స్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభి మాట్లాడారు. కేంద్రాలలో హమాలీల కొరత లేకుండా చూడాలని, సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తూకం చేసిన ధాన్యంను పంపించాలని అన్నారు. వరి కొనుగోలు జరిగిన వెంటనే ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని రెట్టుతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.కేంద్రాల లో ఏమైనా సమస్యలు అంటే తమ దృష్టి తీసుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు పులి శిరీష - హరిప్రసాద్, ఎపిఎం రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, డైరెక్టర్లు అల్లకొండ విజయ, వాకిటి రాజ రెడ్డి, రమేష్ నాయక్ ,నియోజక వర్గ యూత్ అధ్యక్షులు కాశవత్రి వంశీ, పిడుగు తిరుపతి రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, దమ్మ లక్ష్మారెడ్డి,జవ్వాజి చౌదరి, ఆకుల సంతోష్, వర్ధినేని లింగారావ్, సి ఇ ఓ లు అరుణ్, సంజీవ్, దమ్మ తిరుపతి రెడ్డి, నల్ల రంజిత్, మొయినుద్దీన్, సి సి లు విజయ నిర్మల, తోట గంగారెడ్డి,నక్క రోషన్, రెట్టుతులు ఉన్నారు.

## కోరిన కోరికలు తీరుస్తా. కొంగు బంగారంగా వెలోగొందుత.

**- సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు..**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పాం బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. కోరిన కోరికలు తీరుస్తా కొంగు బంగారంగా వెలుగొందుతున్నటువంటి శ్రీపంచ ముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన



సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతుల మీదుగా అత్యంత వైభవపేతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు .పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని కోరారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్, సిద్దిపేట, హుస్నాబాద్, హైదరాబాద్,మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుదీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**- ఎంఏసీ చైర్మన్ చెలుకల తిరుపతి**

**సూర్య రుద్రంగి**

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందని రుద్రంగి ఎంఏసీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. సోమవారం రుద్రంగి మండలం వీరునితండా గ్రామంలో ఐకేపీ మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు, నాయకులతో కలిసి ఎంఏసీ చైర్మన్ చెలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమన్నారు. రైతులకు సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని, రైతులకు రైతు బంధు, రైతు బీమా, నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరపున అందిస్తుందన్నారు. సన్నరకం వడ్లను పండించే రైతులను ప్రోత్సహించాలని ప్రతి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మానాల పీఏసీఎస్ చెర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, సీసీ అశోక్, సెంటర్ ఇంచార్జ్ జ్యోతి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత సమాజం కోసం సంఘటితంగా పోరాడాలి

**- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలని, భవిష్యత్ తరాలకు డ్రగ్స్ మహమ్మారి నుండి విముక్తి కలిగించాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా నశాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఆద్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు డ్రగ్స్ మూలంగా సమాజంలో కోల్పోతున్న జీవితాలకు అద్దం పట్టేవిదంగా వేసిన రంగవళ్ళులు చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అధితిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి హాజరై మాట్లాడారు. చట్టాలపై ప్రతి ఒక్కరు ఆవగాహన చేసుకోవాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, వారిపై వారు చేసే పనులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి చెడు వ్యసనాలకు లోను కాకుండా చూడాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్లపై సూచనలు చేశారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పుడు సెలయుగం నడుస్తుందని ఇంటర్నెట్ తో లాభ నష్టాలు, ఫోన్లతో కలిగే మానసిక ఒత్తిడిలతో కలిగే నష్టాలను వివరించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ భూతాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి భావితరాలకు మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పాటు పడాలన్నారు. అనంతరం డ్రగ్స్ మహమ్మారి నష్టాలపై వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ స్పెషలిస్ట్ సుచరిత మెప్మా ఇన్చార్జి టిఎంసి స్వప్నతో పాటు మెప్మా మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగ్రో ఫారెస్ట్రీ మోడల్ ప్లాంటేషన్‌ను ప్రారంభించిన డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**సూర్య-గోదావరిఖని**



ఆగ్రో ఫారెస్ట్రీ మోడల్ ప్లాంటేషన్ ను సోమవారం పట్టణానికి సమీపంలోని రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్ వద్ద సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు ప్రారంభించి మొక్కలు నాటారు. ఆగ్రో ఫారెస్ట్రీ మోడల్ ప్లాంటేషన్ ద్వారా అడవి జాతి, పండ్ల మొక్కలు నాటి వాటి వరస మధ్యలో వ్యవసాయ పంటలను లేదా పశు గ్రాసాన్ని పెంచి ఉన్న భూమిని పూర్తిగా వినియోగించడంతోపాటు భూమి పొరల మీద ఉన్నటువంటి భూసారం కొట్టుకొని పోకుండా ఉండే విధంగా ఈ నూతన విధానాన్ని సింగరేణి ప్రవేశ పెట్టింది. ఈ నూతన అగ్రో ఫారెస్ట్రీ మోడల్ ప్లాంటేషన్ ను సింగరేణిలో ప్రయోగాత్మకంగా ఆర్జీ-1 ఏరియాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ బొగ్గు తీసే క్రమంలో భాగంగా కొంత పర్యావరణ విధ్వంసం జరుగుతుందని ఇందుకు ప్రత్యామ్నాయంగా విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే సుమారు 15 వేల హెక్టార్లలో దాదాపు 7 కోట్ల మొక్కలు, చెట్లను నాటి వనాలను ఏర్పాటు చేశారని తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు అనేక జీవజాతులకు ఆవాస కేంద్రాలుగా మారి అడవులను తలపిస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఇదే అడవులను గవర్నమెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి పరిహార అటవీకరణ పథకం ద్వారా ల్యాండ్ ఇచ్చి పర్యావరణ పెంపుదల పట్ల సింగరేణి యొక్క నిబద్ధతను చాటుతూ వీటి పరిరక్షణలో ఎంతో శ్రద్ధను చూపుతోందని తెలిపారు. 2025 లో సింగరేణిలో అన్ని ఏరియాలను కలుపుకొని సుమారు 600 పై చిలుక హెక్టార్లలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం జరుగుతుందని, మొక్కల కోసం వేరే వాళ్ళ మీద ఆధారపడకుండా సింగరేణి స్వయంగా 11 ఏరియాలలో సుమారు 12 నర్సరీలను ఏర్పాటు చేసి వాటిలో సంవత్సరం పొడవునా మొక్కలను పెంచడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా బొగ్గును రవాణా చేసే క్రమంలో సి.హెచ్.పి లవద్ద, బొగ్గు రవాణా చేసే రోడ్ల వెంబడి దుమ్ము దూళి ఎక్కువగా వస్తుందని అట్టి ప్రాంతాలలో ఎక్కువ శ్రద్ధతో హైడెన్సిటీ ప్లాంటేషన్, గ్రీన్ కారిడార్లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్, రమేష్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డిజిఎం బానోత్ కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అశోక్ రావు, వర ప్రసాద్, బ్రహ్మాజీ రావు, లక్ష్మిరాజు, హన్మంతరావు, సెక్యూరిటీ ఇన్స్ పెక్టార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ప్రణవ్

- **గ్రామాల సమస్యలే ప్రధాన ఎజెండాగా సాగిన సమావేశాలు**
- **సీనియారిటితో పాటు సిన్సియారిటీ కూడా ముఖ్యమే**
- **కార్యకర్తలకు ప్రజల సమస్యలపై దిశా-నిర్దేశం చేసిన పీపుల్ లీడర్**
- **కోవర్ట్ రాజకీయాలపై,గ్రూప్ రాజకీయలపై పూర్తి నివేదిక ఉంది**
- **కార్యకర్తలకు అండగా ఉంటా**
- **గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి**

**సూర్య, ఇల్లందకుంట**



గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీ పడవద్దని, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధిగా ఉందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం నాడు పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా 6,28,000/- విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాల్లోని లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు త్వరితగతిన బ్యాంక్‌లో డిపాజిట్ చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని, ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని, పదేళ్లనుండి ఎదురుచూసిన ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత సన్న బియ్యం,రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పథకం పెంపులాంటి పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చాయని, అలాగే నూతన రేషన్ కార్డులు, నంబర్ ఆడిషన్స్, మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని, ఇది జనాల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు. కోవర్ట్,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో వచ్చామో రాబోయే స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది కుమార్, గూడెపు సారంగపాణి, ఎగ్గడి సంజీవరెడ్డి, వంగ రామకృష్ణ, కారింగుల రాజేందర్, గంధం రవీందర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొను కేంద్రాల్లోనే మద్దతు ధర

**- ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్**

**సూర్య - మానకొండూర్**



రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మడం ద్వారా మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని మానకొండూరు ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్ అన్నారు.సోమవారం మానకొండూరు సింగిల్ విండో ఆధ్వర్యంలో మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ తోపాటు ముంజంపల్లి,గంగిపల్లి, అన్నారం, గ్రామలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ నల్ల గోవిందరెడ్డి తో కలసి ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ పేరిట కోతలు విధించకుండా కొనుగోళ్లు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర ఏ గ్రేడ్ రూ 2389/-బీ గ్రేడ్ రూ 2369/- పొందాలని సూచించారు.దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు.సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సొసైటీ సీఈవో లక్ష్మారెడ్డి, ఏఎంసీ సెక్రటరీ శ్రావణ్ కుమార్, నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,మాడ తిరుపతిరెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి గౌడ్,చలిగంటి ఓదెలు,పాకాల వందన రెడ్డి, ముల్కల సుధారాణి,బందెల మహేందర్,టేకుమల్ల ఆంజనేయులు,వెలుగొండ రాజు,రావుల రవి,మాతంగి సహదేవ్, కుర్ర వెంకటస్వామి, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గుడిసె శంకర్

**సూర్య, వేములవాడ**



మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా నలుగురు పోటీ పడగా గుడిసె శంకర్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గుడిసె దాసు, ప్రధాన కార్యదర్శిగా బండ మహేందర్, కోశాధికారిగా గుడిసె నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా మల్లారం తిరుపతి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు గుడిసె క్రాంతి,గుడిసె అనిల్ కుమార్, మోకేనపల్లి తిరుపతి, లింగంపల్లి దిలీప్ లు తెలిపారు. ఎన్నికైన సంఘ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, గుడిసె కిషన్ జర్నలిస్ట్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎన్నికైన నూతన అధ్యక్షులు గుడిసె శంకర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మాదిగ సంక్షేమ సంఘం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా సంఘ అభివృద్ధి,సంఘ సభ్యుల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతానని ఓ ప్రకటనలో తెలిపారు.

# కురిక్యాల ఘటనపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సీరియస్

- **సంఘటనతో, ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, కమిషనర్ గౌస్ ఆలంతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే**

**సూర్య గంగాధర**



గంగాధర మండల కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో యాకూబ్ పాషా అనే అటెండర్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సీరియస్ అయ్యారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఏడాది కాలంగా విద్యార్థునులపై వేధింపులు జరుగుతున్నా అధికారుల నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ గౌస్ ఆలంతో ఫోన్లో మాట్లాడి ఆకృత్యానికి పాల్పడిన అటెండర్ యాకూబ్ పాషాను విధుల నుండి తొలగించాలని కోరారు. సంఘటనతో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత విద్యార్థులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# విజయ్ కుమార్ సేవలు అద్వితీయము

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మొదటి మున్సిపల్ చైర్మన్‌గా పని చేసిన వడ్లూరు విజయ్ కుమార్ సేవలు అద్వితీయమని మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని అవంతి కన్వెన్షన్ హాల్ లో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణాన్ని అందరి సహకారంతో సుందరంగా తయారు చేశానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, సిపిఐ నాయకులు శ్రావణ్, మలుగూరి ప్రభాకర్, బొడ్డు సంజయ్, తునికి వసంత్, నందగిరి శ్రీనివాస్, బాబురావు, వెంకటస్వామి, సాయిల రాజు, జడల సమ్మయ్య, బండ నవీన్, ఇప్పలపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం

## - రామయ్య పల్లె గ్రామాన్ని కూడా తీసుకోవాలి - పంట భూములు తీసుకుని మాకు మట్టిని మిగులుస్తారా

## - మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఓసీపీ టూ విస్తరణ కోసం సింగరేణి యాజమాన్యం రాజాపూర్ గ్రామం తో పాటు 444 ఎకరాల భూమిని తీసుకుంటామని ప్రతిపాధిస్తున్నట్టు సింగరేణి జీఎం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ పేర్కొన్నారు. సింగరేణి ఓసీపీ-2 విస్తరణలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట, రాజాపూర్ గ్రామాల పరిధిలోని 708 ఎకరాల వ్యవసాయ భూమిని గతంలో సింగరేణి అధికారులు స్వాదీనం చేసుకున్నారు. దీనిపై రెండు గ్రామాల రైతులు కోర్టుకు వెళ్లగా ఆ భూమిని తిరిగి రైతులకు ఇవ్వడం జరిగింది. తదుపరి 88 ఎకరాలను మాత్రమే తీసుకున్న సింగరేణి అధికారులు, ఇప్పుడు మరోసారి కుట్రపూరితంగా రాజాపూర్ గ్రామాన్ని మాత్రమే



తీసుకుంటామని చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజాపూర్ గ్రామాన్ని తీసుకుంటామని చెప్తున్న సింగరేణి అధికారులు, రామయ్యపల్లి గ్రామాన్ని తీసుకోకుండా కేవలం రామయ్యపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములను మాత్రమే తీసుకోవడం వల్ల గ్రామస్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్దంపేట, పన్నూర్, మంగళ్ పల్లి, వీర్లపల్లి, వకీల్ పల్లి గ్రామాల ప్రజలు పడ్డ ఇబ్బందులను కండ్లారా చూసిన మేము ఎట్టిపరిస్థితిలో అటువంటి సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేమని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు మా వ్యవసాయ భూములు సేకరించే ప్రతిపాదనను విరమించుకోవడమా, లేదంటే మా గ్రామాన్ని సైతం తీసుకుని గ్రామస్థులకు తగు రీతిలో న్యాయం చేయడమో ఏదో ఒకటి చేసే విధంగా అడుగులు వేయాలని హితవు పలికారు. అలా చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటించి సింగరేణి విస్తరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. పోరాటాలు మా ఊరి ప్రజలకు కొత్త కాదని, గతంలో దొరలను,పోలీస్ ను సైతం ఉరికించిన చరిత్ర గ్రామానికి ఉందనే విషయాన్ని సింగరేణి అధికారులు గమనంలోకి తీసుకోవాలని సూచించారు.



## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేము

### - ఎస్ఐ శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడి నేలకొరిగిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేమని ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ఎస్ఐ శ్రీనివాస్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పడం కోసం విధి నిర్వహణ లో ప్రాణాలను కోల్పోయిన.అమరవీరుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. ఎంతో మంది పోరాటాల ఫలింతంగానే నేడు సమాజంలో శాంతిభద్రతలకు ఆటంకం లేకుండా ప్రజలంతా ప్రశాంతంగా జీవిస్తున్నారని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో పోలీసుల కృషి ఘనీయమైందన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు ఏనాటికి వృధా కావన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ప్రభాకర్, రజినీకాంత్, సంతు, కామకృష్ణ, మధు, మారుతి, శ్రీనివాస్, రవి తో పాటు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంపేటలో ఎంపి నిధులతో బోరు బావి ప్రారంభం

**సూర్య, శంకరపట్నం:**



శంకరపట్నం మండలంలోని కరీంపేట గ్రామంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపి నిధుల ద్వారా ఏర్పాటు చేసిన బోరు బావిని సోమవారం పంచాయతీ కార్యదర్శి సుమన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి కేంద్ర నిధులతో బోరు వేయించడం జరిగిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, బిజెపి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. గ్రామ ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, బిజెపి నాయకులు మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దాసరపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, గోపి శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, ఆడెపు శ్రీధర్, కారంకంటి కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు బొజ్జ రాజయ్య, నాయకులు మేరుగు సురేష్, మేరుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**సూర్య, ఇల్లందకుంట**

పోలీస్ అమరవీరుల వారోత్సవంలో భాగంగా ప్రజలకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన కల్పించి, పోలీస్-ప్రజా సంబం%ఎ%ధాలను బలోపేతం చేసే లక్ష్యంతో సోమవారం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని జెడ్ పి హెచ్ ఎస్ ఇల్లందకుంట పాఠశాల పిల్లలతో నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జమ్మికుంట రూరల్ సీఐ పర్యవేక్షణలో, ఇల్లందకుంట ఎస్సై ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరును వివరించే 17 వర్టికల్స్, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన డయల్ 100, మహిళల భద్రత కోసం పనిచేస్తున్న షీ టీమ్స్, నేరస్తులను గుర్తించే వేలిముద్రల గుర్తింపు వ్యవస్థ వంటి కీలక అంశాలపై అధికారులు విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా ట్రాఫిక్ ఉల్లంఘనలు-జరిమానాలు, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు, వాటిని ఎదుర్కొనే మార్గాలు, ఫిర్యాదుల నమోదు ప్రక్రియ, చైల్డ్ హెల్ప్‌లైన్ సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావచ్చని, చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని జమ్మికుంట రూరల్ సీఐ కే. లక్ష్మీనారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ లు కోరారు.



## పేద ప్రజలకు వరం...ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు

### - బీజేపీ జిల్లా ఎంపీటీసీల పోరం మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని పేద కుటుంబాలకు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయమని బీజేపీ జిల్లా ఎంపీటీసీల పోరం మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు.. ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తోందన్నారు. ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించడం వల్ల పేద మహిళలు పొగ రహిత వంటకు అలవాటు పడతారు. ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి, పర్యావరణం శుభ్రంగా ఉంటుంది. ఇంధనం కోసం అడవులకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. ఇది గ్రామీణ మహిళల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే పథకం అన్నారు. రామగిరి మండలంలోని అర్హులైన పేద కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమీప గ్యాస్ ఏజెన్సీ లేదా గ్రామ వలంటీర్ ద్వారా ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కోసం వెంటనే అప్లికేషన్ సమర్పించుకోవాలని కోరారు. ఈ పథకం గురించి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు బీజేపీ స్థానిక నాయకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. "ప్రతి పేదింట్లో గ్యాస్ చెల్లాచెదరుగా కాకుండా వెలుగుతో మెరవాలి" అన్న లక్ష్యంతో పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకు సహాయం చేస్తారని తెలిపారు. గ్లాస్ కనెక్షన్ కావలసినవారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు బుక్ కుటుంబ సభ్యులందరూ ఆధార్ కార్డులు, మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఓటర్ ఐడి కార్డ్ మీ ఫోన్ నెంబర్ మహిళల పేరు మీద గ్యాస్ కనెక్షన్ ఇవ్వబడును దయచేసి అందరూ అప్లికేషన్ పెట్టుకోవాలని కోరారు.

## సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో బ్లాస్టింగ్ విభాగంలో మహిళా కార్మికుల ప్రతిభ

### - అభినందించిన డైరెక్టర్ కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో బ్లాస్టింగ్ విభాగంలో మహిళా కార్మికుల పనితీరును పరిశీలించి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %డ% ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అభినందించారు. ఇప్పటివరకు పురుష కార్మికులు మాత్రమే నిర్వహిస్తున్న కొన్ని విధులను ఇప్పుడు మహిళా కార్మికులు కూడా సమర్థంగా చేపడుతున్నారు. కొన్ని ఏరియాల్లో బ్లాస్టింగ్ విభాగంలో కూడా మహిళా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల బెల్లంపల్లి ఏరియాలో ఓపెన్ కాస్ట్ గనిని తనిఖీ చేస్తున్న సందర్భంగా డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు బ్లాస్టింగ్ విభాగం పనులను కూడా పరిశీలించారు.ఈ విభాగంలో మహిళా కార్మికులు రక్షణతో, నైపుణ్యంతో విధులు నిర్వహిస్తున్న తీరును గమనించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..."పురుష కార్మికులకు దీటుగా అన్ని విధులలోనూ మహిళా కార్మికులు తమ సత్తా చాటుతున్నారన్నారు. ఇది సింగరేణి గర్వకారణమన్నారు.

## నిజాయతీగా ఉండటమే కాదు...అవినీతిని అడ్డుకోవాలి

### - చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదవత్ వెంకన్న జాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరూ తాము నిజాయతీ గా ఉండటమే కాక తమ చుట్టూ ఏవైన అవినీతి, అక్రమాలు జరుగుతుంటే వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని విజిలెన్స్ అనేది ఒక సమిష్టి బాధ్యత అని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదవత్. వెంకన్న జాదవ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం ఆయన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రారంభ సమావేశంలో ప్రసంగించారు. దేశ అభివృద్ధికి అవినీతి ఒక పెద్ద అవరోధం అన్నారు. దీనిని ఎదుర్కోవటం ప్రతి పౌరుని యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో అన్ని విభాగాలు, పారదర్శకంగా అవినీతి రహితంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఏదైనా అక్రమం లేదా అవినీతి, సింగరేణి ఆస్తుల అన్యాక్రాంతం వంటి విషయాలు దృష్టికి వచ్చినట్లయితే వాటిని అరికట్టడం కోసం విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు. అక్రమాలను అరికట్టడంలో కార్మికులు, ఉద్యోగులు, అధికారులు తమవంతుగా సహకారం అందించాలని సహకారం అందించిన వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ జాగరూకతతో వ్యవహరిస్తే అవినీతిరహిత భారతావని సాధ్యమేనని, భారతదేశం ఒక అభివృద్ధి చెందిన దేశం అనే స్వప్నాన్ని సహకారం చేసుకోగలరని తెలిపారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ముందుగా హైదరాబాద్ కార్యాలయంలోని ఉద్యోగులు, అధికారులతో కలిసి పౌరుల సత్య నిష్ఠ ప్రతిజ్ఞను సేకరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్,మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్ జీఎం(ఈ అండ్ ఎం) విశ్వనాథ రాజు, జీఎం(సివిల్) పి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిపార్ట్మెంటల్ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన పర్యావరణ అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం -3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఏరియా పర్యావరణ అధికారి పార్థిరెడ్డి.రాజా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగులకు వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఇప్ప.గంగాధర్, శర్వాన్, డివైపిఎం వడ్లకొండ.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య తో పాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలికంగా ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం కు స్థలం కేటాయింపు

**- ఆర్.ఎస్.కే నిర్వాహకులు రేండ్ల శారద కుమారస్వామి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి కల్వచర్ల గ్రామంలోని మారుతీ నగర్ లోని కేశవ ఇండస్ట్రీస్ స్థలాన్ని తాత్కాలికంగా ఐకేపీ వడ్ల కొనుగోలు ధాన్యం కేంద్రం కు కేటాయిస్తున్నామని ఆర్.ఎస్.కే సంస్థ నిర్వాహకులు రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గతంలో లాగే ఈసారి కూడా కల్వచర్ల గ్రామ రైతులు అమ్మకాలు జరిపేందుకు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం కొరకు స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. అందులో సమస్త గ్రామ



రైతులు మా యొక్క సేవను వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నాం. కొందరు మారుతి నగర్ వారి కోసమే అని దుష్ప్రచారం చేస్తున్నారు. అలాంటి ప్రచారాన్ని పరిగణలోకి తీసుకోకుండా గ్రామ రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో కూడా ఐకేపీ సెంటర్ పై రాజకీయం చేసే ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని ప్రతి రైతు నిశితంగా గమనించగలరని విన్నవించారు. కొనుగోలు కేంద్రం కేటాయించడానికి సహకరించిన నా సహ భాగస్వాములు రావికంటి సతీష్,గర్రెపల్లి రమేష్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**సూర్య, కోనరావుపేట**



అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... సిరిసిల్ల పట్టణంలోని చిన్న బోనాలకు చెందిన గోస్కుల పరుశురాములు (42) స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తాడు. పరశురాములు ఆదివారం కోనరావుపేటలోని అత్తగారింటిలో ఉన్న తన భార్య పిల్లలను చూసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో అతిగా మద్యం సేవించి తిరిగి చిన్న బోనాలకు వెళుతుండగా మల్కపేట శివారులో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినాడు. పోలీసులు అతని స్థితిని చూసి వాహనాన్ని తీసుకొని మల్కపేటలో సిరిసిల్లకు వెళ్లే బస్సు ఎక్కించగా, మల్కపేట బస్టాండ్ లో బస్సు దిగి వెళ్ళాడు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ తిరుగుతూ తూలుకుంటూ వెళ్లడన్నారు . పరశురాములు ఎంతకు ఇంటికి రాకపోయేసరికి పరశురాములు తల్లి గోస్కుల కనకవ్వ మల్కపేటలో ఉండే అల్లుడైన రాజు కలిసి పరశురాములను వెతకగా సోమవారం ఉదయం 11 గంటల సమయంలో మల్కపేట శివారులో ఉన్న బ్రిడ్జి వద్ద ఉన్న కాలువలో ఎవరో వ్యక్తి బోర్లా పడుకొని ఉన్నట్టు కల్పించగా దగ్గరకు పోయి చూసేసరికి అది పరుశరాములుగా గుర్తించారు. కాలువ నుండి బయటకు తీసుకొచ్చి చూడగా మృతి చెంది ఉన్నాడు. రాత్రి సమయంలో కల్వర్టు మీద పడుకొని క్రింద నీటిలో పడి ఉండటం వల్ల ఊపిరాడక చనిపోయాడా? లేక మరే ఇతర కారణాలవల్ల అయినా చనిపోయాడా? పరుశరాములు మృతిపై అనుమానాలు ఉన్నాయని మృతిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.మృతునికి భార్య జ్యోతి ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేము

**- ఎస్ఐ శ్రీనివాస్**

**సూర్య, రుద్రంగి**

విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడి నేలకొరిగిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేమని ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ఎస్ఐ శ్రీనివాస్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పడం కోసం విధి నిర్వహణ లో ప్రాణాలను కోల్పోయిన.అమరవీరుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. ఎంతో మంది పోరాటాల ఫలితంగానే నేడు సమాజంలో శాంతిభద్రతలకు ఆటంకం లేకుండా ప్రజలంతా ప్రశాంతంగా జీవిస్తున్నారని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో పోలీసుల కృషి ఘననీయమైందన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు ఏనాటికి వృధా కావన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ప్రభాకర్, రజినీకాంత్, సంతు, కామకృష్ణ, మధు, మారుతి, శ్రీనివాస్, రవి తో పాటు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంపేటలో ఎంపి నిధులతో బోరు బావి ప్రారంభం

**సూర్య, శంకరపట్నం:**

శంకరపట్నం మండలంలోని కరీంపేట గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపి నిధుల ద్వారా ఏర్పాటు చేసిన బోరు బావిని సోమవారం పంచాయతీ కార్యదర్శి సుమన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి కేంద్ర నిధులతో బోరు వేయించడం జరిగిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, బిజెపి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. గ్రామ ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, బిజెపి నాయకులు మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు తేజస్ విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్ ??/19 పోటీలలో తేజస్ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థి జి.సంజయ్ మొదటి స్థానం, బి.సాయితేజ రెండొవ స్థానం సాధించారు. పిస్టోల్ ??/19 విభాగంలో బి.సాకేత్ బంగారు పతకం, సాయి చరణ్ వెండి పతకం, జె.నిఖిల్ నాలుగవ స్థానం, రోహిత్ ఐదవ స్థానం కైవసం చేసుకున్నారు.అలాగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు దీనికి గాను కళాశాల చైర్మన్ ????. సతీష్ రావు విద్యార్థులను అభినందించడం జరిగింది.

## జూడో రాష్ట్ర స్థాయి పోటీలకు తేజస్ విద్యార్థి

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి జూడో %ఖ%/17 పోటీలలో తేజస్ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థి "అరటి రాంతేజ" బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపిక కావడం జరిగింది. దీనికి గాను కళాశాల చైర్మన్ %జు%. సతీష్ రావు విద్యార్థిని అభినందించడం జరిగింది.

## ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం**

**- బీర్పూర్ మండలంలోని కోల్వాయిలో ఘటన**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కోల్వాయి గ్రామ సమీపంలో భయంకర రోడ్డు ప్రమాదం జరిగింది. హార్వెస్టర్, ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ఘటన స్థలంలోనే ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా మారింది.ప్రత్యక్ష సాక్షుల ప్రకారం హార్వెస్టర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు తీవ్రంగా గాయపడి చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ఎంత భయానకంగా జరిగిందంటే, మృతదేహం హార్వెస్టర్ ఇనుప చువ్వల మధ్య చిక్కుకు పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గంగాధర జెడ్పిహెచ్ఎస్ ఆఫీస్ సబార్డినేట్ సస్పెన్షన్

**సూర్య, కరీంనగర్**

బాలికలపై వేధింపుల ఆరోపణ కారణంగా గంగాధర మండలం కొరిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి యాకూబ్ పాషాను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఘనంగా సీనియర్ బీజేపీ నాయకుడు రేండ్ల జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



యువ పారిశ్రామిక వేత్త,మంథని నియోజకవర్గ కల్వచర్ల వాస్తవ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు రేండ్ల సనత్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం నాయకులు, కార్యకర్తలు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమం లో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేశారు. పండ్లు పంపిణీ చేయడంతో పాటు 50 కిలోల బియ్యాన్ని వృద్ధాశ్రమానికి అందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామగిరి మండల మాజీ ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్, 8వ కాలనీ మండల అధ్యక్షులు ఆకుల శశి కుమార్, జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు,ఆకుల కుమార్ గౌడ్, ఐలవేని అనిల్ కుమార్, మంద సాయి ప్రణీత్,ఈశ్వర కృప వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు మాధవరెడ్డి,వెంకటయ్య గౌడ్,గంట సత్తయ్య, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియాలో నేటి నుంచి కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బాడ్మింటన్ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియాలో నేటి నుంచి కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి పర్సనల్ డీజీఎం పుప్పాల అరవింద రావు తెలిపారు. మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు సింగరేణి కంపెనీ స్థాయి కబడ్డీ,బాల్ బాడ్మింటన్ పోటీలు 8-ఇంక్లైన్ కాలనీ లో గల ఏ.పి.జే అబ్దుల్ కలాం స్టేడియం లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో ఆరు జట్లు 1)బెల్లంపల్లి-మందమర్రి, 2) శ్రీరాంపూర్, 3) ఆర్జీ-1%ద%2, 4) ఆర్జీ-3 %ద% భూపాలపల్లి, 5) మణుగూరు %ద% ఇల్లందు, 6) కొత్తగూడెం %ద% కార్పొరేట్ ఆఫీస్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కంపెనీ స్థాయి పోటీల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం గా సాగుతున్నట్లు తెలియజేశారు.

## ఎస్ ఆర్ ఆర్ వైన్స్ లో చోరీ

**సూర్య, పెగడపల్లి**



శ్రీ రాజ రాజేశ్వర వైన్స్ సైన్స్ లో చోరీ జరిగిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలం కేంద్రంలోని రాజరాజేశ్వర వైన్స్ లో ఆదివారం అర్ధరాత్రి సమయంలో రేకులను పగలగొట్టి గుర్తుతెలియని దొంగలు వైన్స్ లోకి ప్రవేశించి కౌంటర్లో ఉన్న 19800 రూపాయలు, సీసీ కెమెరాలు సంబంధించిన హార్డ్ డిస్క్ ను దొంగలించారని, వైన్స్ క్యాషియర్ దాది సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కోనరావుపేట ఎంపీడీఓ గా స్నిగ్ధ

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండల నూతన అభివృద్ధి అధికారిగా స్నిగ్ధ బాధ్యతలు స్వీకరించారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయానికి రాగా సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఇంచార్జీ ఎంపీడీఓ శంకర్ రెడ్డి నుండి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల ప్రభుత్వం ఎంపీడీవోలను నియమించగా కోనరావుపేటకు కేటాయించారు.మండల అభివృద్ధికి,ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకందేలా చూస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓఆరిఫ్,పంచాయతీ కార్యదర్శులు, పిఆర్ ఎఈ అంజయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాధగా మారిన సాద్విన్ కు ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన 5వ తరగతి విద్యార్థి సాద్విన్ కుమార్ ఇటీవల తండ్రి మరణం తో అనాధ అయిన విషయాన్ని తెలిసిందే. ఈ విషయం తెలిసిన దీకొండ త్రిష్మా సాయి తనవంతుగా 2వేల రూపాయలు, రాగంపేట పూర్వం కార్యదర్శి గా పని చేసిన శ్రీకాంత్ 2వేల రూపాయలను సాద్విన్ కు అందజేశారు.ఈ సందర్భంగా దీకొండ రాజేశం మాట్లాడుతూ విద్యకు సంబంధించి ఏ అవసరాలు ఉన్న మా దృష్టికి తీసుకొస్తే మేము మా వంతు సహాయం చేస్తామని అన్నారు.

# జిల్లాలోని మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక

### డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఏ4 మద్యం దుకాణాల కోసం డ్రాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సమక్షంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లో నిర్వహించారు. డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చెపట్టారు. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, దరఖాస్తులు గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాల లోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌లో స్వీకరించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా, 1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. 71 మద్యం దుకాణాలలో ఎస్సీ సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలు కేటాయిం చడం జరిగిందని వివరించారు. ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ఎన్.ఎం,ఎం,ఎస్ స్టడీ మెటీరియల్ పంపిణి

**సూర్య కోరుట్ల రూరల్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు గ్రామంలో శ్రీమతి శ్రీ వేముల లక్ష్మీపతి లక్ష్మీదేవి మెరిట్ అవార్డు ఫౌండేషన్ కోరుట్ల వారి ఆధ్వర్యంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ లను ఎన్ఎంఎంఎస్ కు సంబంధించిన స్టడీ మెటీరియల్ లను విద్యార్థులకు అందించేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.ఆనంద్, ఎన్.ఎం.ఎం.ఎస్ పాఠశాల ఇన్చార్జ్ ఎక్కల దేవి బాలాజీ గంగాధర్, మరియు ఉపాధ్యాయ బృందం సమక్షంలో జరిగింది ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్ పంపిణి శ్రీమతి శ్రీ వేముల లక్ష్మీదేవి మరియు వేముల శివకుమార్ ఫౌండేషన్ సభ్యుల చేతి మీద జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 48 వేల రూపాయల స్కాలర్షిప్ లనితెలియజేశారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్

**సూర్య, రాయికల్**



రాయికల్ పరిధి లోని రాయికల్,శివాజీనగర్,మహితపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాయికల్ పాక్స్ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బేతి మోహన్ రెడ్డి,గిరిధవర్లు పద్మయ్య, దేవాదాసు, మున్సిపాల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు,కౌన్సిలర్ తురగ శ్రీధర్, మార్కెట్ మాజీ చైర్మన్ గన్నే రాజారెడ్డి, నాయకులు గోపి రాజారెడ్డి, తలారి రాజేశ్,డైరెక్టర్లు కొల్ల నారాయణ,కైరం రమణ, పాలడుగు నర్సింహారెడ్డి, సీఈఓ.ఎ. రవికుమార్, సెంటర్ ఇంచార్జిలు తిరుపతి, మహేష్, శంకర్, రాజేష్, భూమేష్, ప్రశాంత్ మరియు రైతులు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రాం ప్రారంభం

**సూర్యకోరుట్ల**

రైతులు వరి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి, డి ఆర్ డి ఓ రఘువరన్కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో డీఆర్ డీఓ రఘువరన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి మరియు ఎపిఎం మమత, ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఐకేపీ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు మాజిఎంపీటీసీలు చేపూరి క్రిష్ణరెడ్డి, పడాల లచ్చాయ, సర్పంచ్ దారిశెట్టి గణేష్,కొక్కెర గంగామల్లయ్య, బండి తిరుపతి దాసరి రాజేష్, శివరాత్రి రవి. ఇమ్మడి మహేష్ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు

## ట్రస్మా ఎన్నికలు

**సూర్య మేడిపల్లి**



ఉమ్మడి మేడిపల్లి,భీమారం రెండు మండలాల ప్రైవేట్ పాఠశాలల కార్యవర్గ ఎన్నిక సోమవారం రోజు ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలలో మన్నెగూడెం గ్రామం తుకారం విద్యాలయం పాఠశాల కరస్పాండెంట్ దాసరి పరందం ప్రెసిడెంట్ గా, భీమారం మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయం కరస్పాండెంట్ పల్లికొండ గణేష్ వైస్ ప్రెసిడెంట్ గా, పోరుమళ్ళ గ్రామం సన్రైజింగ్ పాఠశాల కరస్పాండెంట్ ఎడ్వర్డ్ జోయల్ సెక్రటరీగా, శ్రీ సరస్వతి విద్యా మందిర్ మన్నెగూడెం, విన్నర్స్ స్కూల్ వెంకట్రావుపేట్ పాఠశాలల కరస్పాండెంట్ తొగిటి జగదీశ్వర్ జాయింట్ సెక్రటరీగా, కొండాపూర్ గ్రామం శ్రీ సరస్వతీ విద్యాలయం కరస్పాండెంట్ ఎదులాపురం దయాకర్ కోశాధికారిగా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మేడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కుందారపు మహేందర్, జవహర్ విద్యాలయం కరస్పాండెంట్ ఒద్దినేని మల్హాల్ రావు లను నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను జగిత్యాల జిల్లా కార్య వర్గం అభినందనలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలలో రైతులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి

**- మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పూండ్ర నారాయణ రెడ్డి**

**సూర్య - కథలాపూర్**

రైతులకు వరి కోనుగోలు కేంద్రాలలో అసౌకర్యం కలుగకుండా చూడాలని నిర్వాహకులను మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పూండ్ర నారాయణ రెడ్డి సూచించారు.సోమవారం మండలంలోని తక్కళ్లపల్లి, బొమ్మేన, దూలూరు, దూంపేట గ్రామాల్లో ఐకెపి, ఫాక్స్ ఆద్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభి మాట్లాడారు. కేంద్రాలలో హమాలీల కొరత లేకుండా చూడాలని, సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తూకం చేసిన ధాన్యంను పంపించాలని అన్నారు. వరి కొనుగోలు జరిగిన వెంటనే ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని రెత్కతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.కేంద్రాల లో ఏమైనా సమస్యలు అంటే తమ దృష్టి తీసుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలు పులి శీరీష - హరిప్రసాద్, ఎపిఎం రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, డైరెక్టర్లు అల్లకొండ విజయ, వాకిటి రాజ రెడ్డి, రమేష్ నాయక్ ,నియోజక వర్గ యూత్ అధ్యక్షులు కాశవత్రి వంశీ, పిడుగు తిరుపతి రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, దమ్మ లక్ష్మారెడ్డి,జవ్వాజి చౌదరి, ఆకుల సంతోష్, వర్ధినేని లింగారావ్, సి ఇ ఓ లు అరుణ్, సంజీవ్, దమ్మ తిరుపతి రెడ్డి, నల్ల రంజిత్, మొయినుద్దీన్, సి సి లు విజయ నిర్మల, తోట గంగారెడ్డి,నక్క రోషన్, రెత్కతులు ఉన్నారు.

## కోరిన కోరికలు తీరుస్తా. కొంగు బంగారంగా వెలొగొందుత.

**- సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు..**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పామ్ బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. కోరిన కోరికలు తీరుస్తా కొంగు బంగారంగా వెలుగొందుతున్నటువంటి శ్రీపంచ ముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతుల మీదుగా అత్యంత వైభవపీతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు .పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన - ఏయంసి వైస్ చైర్మన్

**కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో సెర్ప్(ఐకెపి) ద్వారా తిప్పయపల్లి, అప్పారావుపేట, డబ్బుతిమ్మాయ పల్లి, రాంసాగర్, హిమ్మాతరావు పేట, చింతలపల్లి,కోనాపూర్, సూరంపేట, గంగారాంతండా గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏయంసి వైస్ ఛైర్మెన్ జీవన్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మెన్లు రవీందర్ రెడ్డి,ప్యాక్స్,ఏయంసి డైరెక్టర్స్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికా ర్జున్ రెడ్డి, చిలివేరి నారాయణ,ఎపియం ధ్యావ మల్లేశం,ఆర్ఐ కరుణాకర్, సీసీలు శ్రీనివాస్,విరాకుమార్, స్వరూప,కమలాకుమారి విఓఏలు,గ్రామ సంఘాల అధ్యక్షులు,ఏఈఓలు,కమిటీ మెంబర్స్,సిఆర్పీలు, మహిళలు ,రైతులు,గ్రామ ప్రజలు,హమాలీలు పాల్గొన్నారు.

## మొక్క జొన్న కొనుగోలులో నిబంధనలు సడలించాలి

**సూర్య, రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేపడుతున్న మొక్క జొన్న కొనుగోలు లో ఒక్కో రైతు నుండి కేవలం 18 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామనే నిబంధన సడలించాలని కాంగ్రెస్ యూత్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం,మద్దతు ధర కల్పించేందుకు మొక్క జొన్న పంట కొనుగోలు చేయడం శుభ పరిణామం అయినప్పటికి,కొనుగోలు లో మాత్రం కేవలం 18 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామనే నిబంధన సబబు కాదన్నారు.ఒక్కో రైతు ఎకరాన దాదాపు 30 క్వింటాల్ వరకు మొక్క జొన్న పంట పండిస్తాడని,ప్రభుత్వం కేవలం 18 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామనడం శోచనీయం అన్నారు.మిగతా ధాన్యాన్ని రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతుల కోసం చేసే పని గొప్పదైనప్పటికీ, అనాలోచిత నిర్ణయాలు, నిబంధనల వల్ల ప్రజలు,రైతులు అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం ఇట్టి నిబంధన ఎత్తివేసి రైతుల నుండి పూర్తి ధాన్యం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు జకిలేటి హరీష్ రావు, ఇద్దాం సుధీర్ రెడ్డి,గుజ్జుల కిరణ్ రెడ్డి, బేతి మల్లారెడ్డి,అంబల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

**సూర్య ఎండపల్లి**

హైదరాబాద్ నడిఒడ్డున నిర్వహించే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి,ఒక ప్రకటనలో పేర్కొన్నారు, సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం కంటే తమకు ఏది ముఖ్యం కాదని దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి, పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేస్తూ ఆత్మగౌరవ విషయంలో రాజపడ´టం అంటే ప్రాణం లేని ఇజ్జయంతో సమానమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గబాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ దేశంలోని దళిత ప్రజలందరిపై జరిగిన దాడిగా అభివర్ణిస్తున్నామని, నవంబర్ 1న హైదరాబాద్ నడి ఒడ్డున నిర్వహించే దళితుల ఆత్మగౌరవ మహానువేసిన ప్రదర్శన విజయవంతం చేయాలని అలాగే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గౌరీ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఎస్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ డైరెక్టర్ ఎస్టీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆన్ లైన్ వెబ్ సైట్ https: //deet.telangana.gov.in ప్లాట్ ఫామ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే.రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లాలోని ఆసక్తి గల ఎస్టీ నిరుగ్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.